

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
మంగళవారం | నవంబర్ 21, 2023 | www.navatelangana.com

ఇందిరమ్మ రాజ్యమంటున్న...

కాంగ్రెసోళ్లకు సిగ్గుండాలే...


- కడియంను గెలిపిస్తే రైతు బంధు రూ.16వేలు
- స్టేషన్ ఘనపూర్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్
- రాజకీయ భిక్ష పెట్టింది ప్రజలు కడియం శ్రీహరి



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

నాటి ప్రొఫెసర్ జయశంకర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమం కేసీఆర్ శవయాత్రనా... తెలంగాణ జైత్రయాత్రనా... అని ముందుకు సాగితే గోస పడ్డ తెలంగాణ సుభిక్షంగా ఉందని, నేడు ఇందిరమ్మ రాజ్యమంటున్న కాంగ్రెసోళ్లకు సిగ్గుండాలే అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గంలో సోమవారం బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ ప్రసంగించారు. ఇందిరమ్మ రాజ్యమంతా నిత్యం ఎన్ కౌంటర్లేనని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో దేశంలో ఎక్కడా లేనివిధంగా రూ. 2వేల పెన్షన్ ఇస్తున్నామని, రాబోయే రోజుల్లో దానిని రూ.5 వేలకు పెంచుతామని వెల్లడించారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి 24గంటల వద్ద 3గంటలే సరిపోతుందని అనడం సరికాదన్నారు. కర్ణాటక డిప్యూటీ

▸ మిగతా2లో...





కన్న తల్లిదండ్రులను పట్టించుకోని కొమ్మూరి

నియోజకవర్గ ప్రజలకు ఏం చేస్తాడు ?

- గడప గడపకు పల్లా ప్రచారం

నవతెలంగాణ-జనగామ

కన్న తల్లిదండ్రులనే పట్టించుకోని కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాపరెడ్డి నియోజకవర్గ ప్రజలకు ఏం చేస్తాడని పల్లా రాజేశ్వర్ రెడ్డి విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం జనగామ నియోజకవర్గం లోని జనగామ మండలం గానుగుపాడు పెద్దతండ తదితర గ్రామాలలో గడపగడపకు విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రచారం కోసం గ్రామాలకు వచ్చిన పల్లా రాజేశ్వర్ రెడ్డి నీ మహిళలు బతుకమ్మ కోలాటం తోపాటు డప్పు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి నుదుట తిలకం పెట్టి స్వాగతించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పల్లెల ప్రగతి ప్రధాన ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్లు పనిచేశారన్నారు. దేశ అభివద్ధికి పల్లె ప్రగతి ప్రధానమన్నారు. కన్న తల్లిదండ్రులను పట్టించుకోని కొమ్మూరు ప్రతాపరెడ్డి నేడు ప్రజల ముందుకు వస్తున్నారన్నారు. ఊసరవెల్లి రంగులు

▸ మిగతా2లో...



కాంగ్రెస్ మాయ మాటలు నమ్మి

మోస పోకండి

- పనిచేసే ప్రభుత్వానికే పట్టం కట్టాలి...
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర రమణారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

కాంగ్రెస్ పార్టీ చెప్పే మాయ మాటలు నమ్మి మోసపోవద్దని భూపాలపల్లి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని 24,25 వార్డులలో ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర రమణారెడ్డి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో వార్డులలోని మహిళలు నుదిటన బొట్టు పెట్టి రమణారెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వార్డులో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్లో ఆయన మాట్లాడుతూ గతంలో మీ అందరి సహకారంతో గెలిచి 5 సంవత్సరాలు మీకు సేవ చేసే బాగ్యాన్ని కల్పించారని భూపాలపల్లి పట్టణంలో ప్రభుత్వ సహకారంతో 100ల కోట్ల ప్రభుత్వ నిధులతో మౌళిక వసతులు సిసి, సైడ్ డ్రైన్ లను 90 శాతం పూర్తి చేసుకున్నామని, అట్లాగే మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచినీరు అందజేస్తున్నామని తెలిపారు. ఈ వార్డులో ఉన్న మిగిలిన సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని, భూపాలపల్లికి మెడికల్ కళశాల, బైపాస్ రోడ్డు, జిల్లా కలెక్టర్, ఎస్పీ కార్యాలయాలను ఏర్పాటు చేసుకున్నామని, భూపాలపల్లి ప్రణాళిక బద్దంగా అభివద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ అభివద్ధి ఇలాగే కొనసాగించాలంటే మళ్లి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు.పనిచేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు

▸ మిగతా2లో...

ఆశీర్వదించి అసెంబ్లీకి పంపండి

- వచ్చే ప్రభుత్వం మనదే.. అభివద్ధి మనతోనే సాధ్యం
- గ్రామాల్లో సీతక్క ముమ్మరంగా ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ -ములుగు/గంగారం

మీ కష్టసుఖాలు తెలిసినదాన్ని, ఆశీర్వదించి అసెంబ్లీ పంపండని, వచ్చే ప్రభుత్వం మనదే.. అభివద్ధి మనతోనే సాధ్యమౌతుందని ఎమ్మెల్యే సీతక్క అన్నారు. సోమవారం నియోజకవర్గంలోని గంగారం మండలం గ్రామాల్లో సీతక్క ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు నాపై 200 కోట్ల రూపాయల ధనం ఖర్చుపెట్టి ఇక్కడ ఉన్న ఓట్లు కొనుక్కోవడానికి వస్తున్నారనిఅన్నారు. తాను స్థానిక ప్రజల కష్టాలను తెలుసుకున్న అని, చిన్నతనంలోనే అడవిలో గన్ను పటానని, కష్టకాలంలో ప్రజలకు అండగా నిలబడ్డానని తెలిపారు. రైతు లకు ఎక్కడ ఏ చెక్ డ్యాం కట్టాలి, ఎక్కడ ఏ చెరువు తీయాలి, ఇక్కడ రైతులకు రెండు పంటలకు నీళ్లు ఎలా అందియ్యాలి అనేది తనకు అవగాహన ఉందని గుర్తు చేశారు. డబ్బుల సంచులతో మాయ మాటలు చెప్పి మభ్య పెట్టేవారు వస్తుంటారని నమ్మొద్దన్నారు. కానీ మీ కష్టాల్లో నేను పాలుపంచుకున్న దానిని ఇక్కడి ఆర్థిక స్థితిగతులపై వనరులపై పూర్తి అవగాహన ఉన్నదని అన్నారు. ఇన్నాళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఇక్కడ అభివృద్ధి చేస్తే సీతక్కకు తిరుగు ఉండదని తనకు సహకరించలేదని

▸ మిగతా2లో...

అందరికి అండ...ఎర్రజెండా

- భద్రాచలం నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి కారం పుల్లయ్యను ఆదిరించాలి
- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో భారీ ర్యాలీ..



నవతెలంగాణ-వెంకటాపురం

పేద ప్రజలకు కొండంత అండ ఎర్రజెండా అని, ప్రధాన పార్టీలు ఏ కార్యక్రమంచేసిన ప్రస్తుత పరిస్థితుల్లో బీరు బిర్యానీతో పాటు రూ.400 నుండి రూ.500 వరకు ఇవ్వాల్సిందే లేకుంటే రాలేమంటూ ప్రచారానికి వచ్చే వారు తెగేసి చెబుతున్నారు. జన బలం చూపడానికి ప్రధాన పార్టీలు తప్పని సరిగా వారు అడిగింది ముట్ట చెప్పాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. అలాంటి సమయంలో సోమవారం మండల కేంద్రంలో భద్రాచలం నియోజకవర్గంలో సీపీఐ(ఎం)

▸ మిగతా2లో...



12డి ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేయాలి

- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

ఓటు గోప్యత పాటించి ఇంటి వద్ద నుంచి వేసే 12 డి ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా అన్నారు. సోమవారం భూపాలపల్లి ఐ.డి.ఓసిలో ఇంటి నుంచి నిర్వహించే పోలింగ్ ప్రక్రియపై సంభందిత అధికారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా మాట్లాడుతూ... దివ్యాంగులకు, 80 ఏళ్ళు పైబడిన వద్దులకు భారత ఎన్నికల కమిషన్ ఇంటి వద్ద నుంచి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించిందని, భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునేందుకు 137 మంది దరఖాస్తు చేసుకున్నారని, వారి కోసం ప్రత్యేకంగా 3 ఎన్నికల పోలింగ్ బందాలు ఏర్పాటు చేశామని అన్నారు. ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునే సమయంలో ఓటరు గోప్యత పాటించే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇంటి నుంచి ఓటు స్వీకరించే షెడ్యూల్ వివరాలు పోటి చేసే అభ్యర్థులకు, తెలియజేయాలని, వారి

▸ మిగతా2లో...

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

నవతెలంగాణ -తాడ్వాయి



పోలింగ్ బూత్ ల వద్దకు వెళ్లి ఓటేయలేని పరిస్థితిలో ఉండి పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులు 80 ఏళ్ల పైబడిన సీనియర్ సిటిజనులకు సోమవారం మండలంలోని కాటాపూర్, దామరవాయి, బీరెల్లి, పంబాపూర్, రంగాపూర్, కొండపర్తి గ్రామాలలో ని 21మంది, వారు ఇంటి వద్దనే ఓటు వేశారు. ఎన్నికల అధికారులు పోస్టల్ బ్యాలెట్ తో కూడిన ఈవీఎంలను ఇంటి వద్దకే తీసుకెళ్లి, వారి ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అన్ని చర్యలు తీసుకున్నారు. దీంతో మండలంలో 21 మంది వద్దులు దివ్యాంగులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ అధికారి జితేందర్ రెడ్డి, మైక్రో అబ్జర్వర్ నవీన్, రూట్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్, బి ఎల్ వో లు ఇందారపు నిర్మల, సాయిరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలకు ఏం చేస్తాడు ?

మార్పినట్టుగా రోజుకో పార్టీ మార్చుకుంటూ ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ వల్ల మాయ మాటలు పట్టించుకోవద్దు అన్నారు. మూడు గంటలు కరెంటు ఇచ్చుతామన్న కాంగ్రెస్ వాళ్లని బొంద పెట్టి 24 గంటలు కరెంటు ఇస్తానన్న కేసీఆర్ ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలన్నారు. ఈ జిల్లాలో పుట్టిన తాను నాన్ లోకల్ ఎలా అవుతానని అన్నారు. కాంగ్రెస్ వల్ల అబద్ధం మాటలు ప్రజలు నమ్మరు అన్నారు. జనగామ నియోజకవర్గంలోని పల్లెలన్నింటిని సస్యశ్యామలం చేస్తానన్నారు. బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోను తప్పకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేయనున్నట్లు చెప్పారు. ముచ్చటగా మూడోసారి సీఎం కేసీఆర్ ను చేసేందుకు తనను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బి సిద్ధి లింగం, పీఏసీఎస్ చైర్మన్ మహేందర్ రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

మోస పోకండి

పట్టం కట్టాలని, ఈ నెల 30న జరి ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని మరోసారి సేవచేసే భాగ్యాన్ని కల్పించాలని భారీ మెజార్టీతో గెలిపించాలని రమణారెడ్డి అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ సెగ్గం వెంకటరాణి సిద్ధు, జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్దన్, 24 వార్డు కౌన్సిలర్ సిరిప అనిల్, 25 వార్డు కౌన్సిలర్ సజ్జనపు స్వామి, వార్డు కౌన్సిలర్ మేకల రజిత, మల్లేష్ వార్డు అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అదనపు ఈవీఎం యంత్రాల ఎఫ్ఎల్సీ నిర్వహణ : కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాకు అదనంగా కేటాయించిన ఈవీఎం యంత్రాలను ఎఫ్ఎల్సి(ఫస్ట్ లెవల్ చెకింగ్) ఈసీఐఎల్ ఇంజినీర్ల ఆధ్వర్యంలో పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. సోమవారం రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈవీఎం గోదాం కేంద్రం వద్ద అదనపు ఈవీఎం మిషన్ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈవీఎం యంత్రాలపై ఎటువంటి అనుమానాలకు తావు లేకుండా ప్రక్రియ జరుగుతుందని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా ఈవిఎం యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ చేస్తున్నామన్నారు. ఈవీఎం ఫస్ట్ లెవెల్ చెకింగ్ ముగిసిన తర్వాత 1000 ఓట్లతో మాక్ పోలింగ్ నిర్వహిస్తామని, అప్పుడు కంట్రోల్ యూనిట్ లో వచ్చిన ఓటు వివరాలు వివి పాట్ స్లిపుల వివరాలను చెక్ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ఆర్డీఓ రమాదేవి సంబంధిత అధికారులు వివిధ రాజకీయ పార్టీలు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెసోళ్లకు సిగ్గుండాలే...

సీఎం 5గంటలే ఇస్తున్నమని చెపుతున్నారని అన్నారు. ఎన్నికలు రాగానే ఆగమాగం కావద్దని, బీఆర్ఎస్ అందిస్తున్న సంక్షేమ అభివృద్ధిపై చర్చ జరిగాల్సిందేనని అన్నారు. కరోనా విపత్తుతో రుణమాఫీ ఇబ్బంది తలెత్తిందని పూర్తి రుణమాఫీ చేస్తామని తెలిపారు. ఆర్టీసి కార్మికులను పర్మినెంట్ చేస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి మాట్లాడారు. గత 30 సంవత్సరాల రాజకీయ జీవితం నియోజకవర్గ ప్రజలతో ముడిపడి ఉన్నదని అన్నారు. 1994 ఎమ్మెల్యేగా మొదటిసారి గెలిచి 30 సంవత్సరాలుగా నేటి వరకు రాజకీయాల్లో ఈ స్థాయిలో ఈ స్థానం నిలబెట్టిన నియోజకవర్గ ప్రజల భిక్షగా వర్ణించారు. ఎల్లవేళలా రుణపడి ఉంటానని అన్నారు. నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంలో తన శక్తి, అధికారం మేరకు సహాయపడుతూనే ఉన్నానన్నారు. పార్టీ అధ్యక్షులు కేసీఆర్ ఒకసారి అవకాశం ఇచ్చారని ఆదరించాలని కోరారు. దళిత సామాజిక, పేదల నియోజకవర్గమని దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేయక మునుపు బీడు, కంచెలున్న భూములని, వలస వెళ్లే ప్రాంతాలు మావని, తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ నాయకత్వంలో దేవాదుల ప్రాజెక్టును వేగవంతంగా పూర్తి చేసి, ఏడు రిజర్వాయర్ల, సాగునీటితో రెండు పంటలకు అందిస్తున్నామని అన్నారు. రానున్న రోజుల్లో సాగునీరు అందని ప్రాంతాలకు, గోదావరి జలాలతో చెర్లు కుంటలు నింపుకొని, నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు సీఎం కేసీఆర్ నాయకత్వంలో అందిస్తామని అన్నారు. శివుని పల్లి, ఘనపూరు, చాగల్ గ్రామాలతో మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేసి, అధిక నిధులు వెచ్చించి అభివృద్ధి చేయాలని కేసీఆర్ విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ కేంద్రంలో మోడల్ డిగ్రీ కాలేజ్, ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు చేయాలని కోరారు. గతంలో లెదర్ పార్క్ ఏర్పాటు చేశారని, రివైండ్ చేసి ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళలకు ప్రత్యేకంగా కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, వంద పడకల ఆసుపత్రి మంజూరీ కావడంతో కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్కు మద్దతుగా, మూడవసారి ప్రజలు కేసీఆర్ ను ముఖ్యమంత్రి చేయబోతున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం స్టేషన్ ఘనపూర్ పై ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేక నిధులిచ్చి ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి అధ్యక్షుడు, ఎమ్మెల్యే డా రాజయ్య, ఎంపి పసునూరి దయాకర్, జెడ్పీ చైర్మన్ సంపత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరోగ్యం, రాష్ట్ర రైస్ మిల్లర్ల ఉపాధ్యక్షులు బెలిదే వెంకన్న, ప్రజా ప్రతినిధులు, నియోజక వర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

అందరికి అండ...ఎర్రజెండా

అభ్యర్థి కారం పుల్లయ్య విజయాన్ని కాంక్షిస్తూ వెంకటాపురం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం నుంచి బస్టాండ్ సెంటర్లోని దేవస్థానం మైదానం వరకు ర్యాలీ నిర్వహించారు. వందలాది మంది సీపీఐ(ఎం) కార్యకర్తలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. సందర్భంగా జరిగిన సమావేశంలో సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు విజయరాఘవన్, కేంద్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం కుమ్మరి శ్రీను అధ్యక్షతన జరిగిన మహాసభలో రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్, సూడి కృష్ణారెడ్డి మాట్లాడారు. భద్రాచలం నియోజకవర్గంలో ప్రధాన పార్టీలు డబ్బు సంచులతో గెలిచే ప్రయత్నం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. అక్రమ సంపాదన తో గెలవాలని చూసే వారికి బుద్ధి చెప్పాలన్నారు. పోడు భూములు,కూలి రేట్లు, ప్రజా సమస్యలపై నిత్యం పోరాడే ఎర్రజెండా నాయకులకు ఓట్లు వేసి ప్రజాగొంతుకను అసెంబ్లీకి పంపాలన్నారు. తునికాకు బోనస్ , పోడుభూముల పట్టాల కోసం పోరాడే కమ్యూనిస్టులు కావాలో బీరు,బిర్యానీ ఇచ్చే ఇతర పార్టీలు కావాలో ఆలోచించు కోవాలని అన్నారు. సీపీఐ (ఎం) అభ్యర్థి కారం పుల్లయ్య మాట్లాడుతూ.. నిత్యం ప్రజల వెంట ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడిన చరిత్ర తనదన్నారు. గత ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యే దళిత, బీసీ బంధుల లబ్ధిదారుల ఎంపికలో కమిషన్లు దండు కున్నారే తప్ప పేదల అవసరాల కోసం ఒక్క రోడ్డు అయిన వేశారా అన్నారు. ఏసీ రూముల్లో వుంటూ వైద్యం చేస్తూ పైసలు వెనుకేసుకునే వ్యక్తి బీఆర్ఎస్ అభ్యర్థి అన్నారు. పదవుల కోసం పార్టీలు మారడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదు అన్నారు. ప్రశ్నించే గొంతును అసెంబ్లీ కి పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, జిల్లా నాయకులు సాంబ శివ,గఫ్ ర్, దావుద్ , వంకా రాములు, కట్ల చారి,ఆదినారాయణ,గ్యానం వాసు ,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

12డి ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేయాలి

ఏజెంట్లు సైతం బందాలతో ఇంటి వద్దకు వెళ్ళవచ్చని అన్నారు. ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకున్న సమయంలో ఓటర్కు గోప్యత ఉండే విధంగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ఓటర్ ఓటు హక్కు వినియోగించుకునే సమయంలో ఎవరి ఒత్తిడికి గురి కాకుండా ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో 23 మంది ఎమ్మెల్యే అభ్యర్థులు గా పోటీ చేస్తున్నారని, అవసరమైన బ్యాలెట్ పత్రాలతో ప్రిసైడింగ్ అధికారి, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారి, పోలీస్ అధికారులతో బృందంగా వెళ్లి ఓటు హక్కు స్వీకరించడం జరుగుతుందని, ఇంటి వద్ద నుంచి ఓటు హక్కు స్వీకరించే ప్రక్రియను పూర్తి స్థాయిలో వీడియో రికార్డింగ్ చేయాలని అన్నారు. నవంబర్ 21 నుంచి నవంబర్ 23 వరకు 3 బందాలు 3 రూట్లలో ప్రయాణించి 137 మంది ఓటర్ల ఇంటి వద్ద నుంచి వారి ఓట్లు సేకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, భూపాలపల్లి రిటర్నింగ్ అధికారి తహసీల్దార్లు, ఎంపీడీఓలు పాల్గొన్నారు.

ఆశీర్వదించి అసెంబ్లీకి పంపండి

ఇప్పుడు వచ్చేది మన కాంగ్రెస్ ఇందిరమ్మ రాజ్యాం అని ఈ ఇందిరమ్మ రాజ్యంలో మనకు కావాల్సినవన్నీ చేసుకోవచ్చని, మూడేళ్లలోనే పూర్తి చేసుకుంటామని తెలిపారు.ఆ మండలంలో జీవిస్తున్న గిరిజన గిరిజనేతర్లకు అందరూ నాకు రెండు కళ్ల లాంటివారని ఒక కంటికి గాయమైనప్పుడు ఇంకో కంటి నుండి కన్నీళ్లు వస్తాయని కాబట్టి ఈసారి వచ్చేది మన ప్రభుత్వమే మన కాంగ్రెస్ ప్రభుత్వ రాగానే ఇక్కడ జీవిస్తున్న గిరిజన గిరిజనేతర్లకు అందరికీ శాశ్వత పట్టాలు ఇస్తామని అన్నారు. ఇచ్చిన ప్రతి పట్టకు రైతులకు ఎకరానికి ప్రతి ఏటా 15000 రూపాయలు, ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు, ఎంపీపీ సరోజన జగ్గారావు, జెడ్పిటిసి ఈసం రామసురేష్, వైస్ ఎంపీపీ వీరభద్ర పోతయ్యసీనియర్ నాయకులు శంబయ్య, కొమురయ్య గంగారం మండల కార్యకర్తలు సీతక్క అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





నేటి బాలలే రేపటి భావిభారత పౌరులు

సిడిపిఓ స్వాతి

నవతెలంగాణ - ములుగు

నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని ములుగు సిడిపిఓ స్వాతి అన్నారు. అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో సోమవారం అవగాహన కార్యక్రమం బండారుపల్లి మోడల్ స్కూల్, బండారు పల్లి రెసిడెన్షియల్ స్కూల్లో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం సీడీపీఓ స్వాతి మాట్లాడుతూ బాలల హక్కులను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉంటుందని అన్నారు. బాలలు తమ హక్కులకు భంగం వాటిల్లితే 1098లో సంప్రదించాలని అన్నారు. బాల్య వివాహం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ నరేష్ మాట్లాడుతూ బాలల హక్కులైన జీవించే హక్కు,అభివృద్ధి చెందే హక్కు, భాగ్య స్వామ్యం హక్కు, రక్షణ పొందే హక్కులను గురించి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. హక్కుల ఉల్లంఘన జరిగినప్పుడు హెల్ప్ లైన్ 1098 /112 కు కాల్ చేసి సేవలు పొందాలని సూచించారు. చైల్డ్ హెల్ప్ లైన్ కేజ్ వర్కర్ రాంబాబు మాట్లాడుతూ నేడు సమాజంలో బాల బాలికలపై లైంగిక దాడులు అధికమవడం బాధాకరమని అన్నారు. జిల్లాలోని బాలల బాలికలకు అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్స్ ,టీచర్స్, ఐసిపిఎస్ స్వర్ణలత, డిస్ట్రిక్ట్ హ్యూమన్ హబ్ శిరీష, విద్యార్థులు పాల్గొన్నారు.

పకడ్బందీ చర్యలు తీసుకోవాలి..

ఎన్నికల పరిశీలకులు..

నవతెలంగాణ-భూపాలపల్లి

ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు లేకుండా, పకడ్బందీ చర్యలు తీసుకోవాలని భూపాలపల్లి అసెంబ్లీ ఎన్నికల జనరల్, పోలీసు పరిశీలకులు అభయ్ నందన్ అబిస్టే, అమిత్ కుమార్ అన్నారు. సోమవారం భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలోని మావోయిస్ట్ ప్రభావిత పోలింగ్ స్టేషన్లయిన దూదేకులపల్లి, అజంనగర్, దిక్షకుంట, నందిగామ, పంబాపూర్, రాంపూర్, గోళ్లబుద్దారంలో ఎన్నికల పరిశీలకులు పర్యటించి, పోలింగ్ స్టేషన్లలో మౌలిక సదుపాయాలు పరిశీలించి, ఓటర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా శాంతియుత వాతావరణంలో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని అన్నారు. మావోయిస్టు ప్రభావిత కేంద్రాలపై నిఘా ఉంచాలని పోలీసులకు సూచించారు. అలాగే ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడితే తగిన చర్య లు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన అన్ని వసతులు కల్పించాలని, ర్యాంపులు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. పోలింగ్ ప్రక్రియకు అవసరమైన పనులను ముందస్తుగా ప్రణాళికతో పూర్తి చేయాలన్నారు. ఎన్నికల్లో అన్ని శాఖల అధికారులు సమ న్వయంతో పనిచేసి పారదర్శకంగా ఎన్నికలు జరిగేలా సమర్థవంతంగా పనిచేయాలని అభయ్ నందన్ అబిస్టే, అమిత్ కుమార్, పేర్కొన్నారు. భూపాలపల్లి సిఐ రామ్ నర్సింహారెడ్డి తహసిల్దార్ శ్రీనివాస్, ఎస్ఐ సంధ్యారాణి, పాల్గొన్నారు.

మావోయిస్టులకు సహకరించవద్దు : డీఎస్పీ

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండల పరిధి ఎనకపెల్లి గ్రామంలో ఆదివారం గ్రామంలో కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, మహదేవపూర్ సిఐ కిరణ్, సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్, ఎస్సై రాజకుమార్ ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఇంటింటా క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. అనంతరం గ్రామంలోని ప్రధాన కూడలిలో గ్రామస్తులతో కలిసి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రానున్న ఎలక్షన్లలో మావోయిస్టులు సంచరించే అవకాశం ఉన్నందున గ్రామంలో ప్రతి ఒక్కరు వారి ఇంట్లోకి కొత్త వ్యక్తులు గాని అనుమానాస్పద వ్యక్తులు గాని వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేయరాదని సూచించారు. గుట్కా గుడుంబా విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామంలో ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసులు, యువకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్లో 'స్వయం పరిపాలన'

నవతెలంగాణ-మహదేవపూర్

అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం లో భాగంగా మహదేవపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవం"ఘనంగా జరుపుకోవడం జరిగింది. విద్యార్థులే ఉపాధ్యాయులు గా పాఠశాలను నిర్వహించారు. తరువాత నిర్వహించిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు గా వ్యవహరించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

ఈవీఎంలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-కాశిబుగ్గ



వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ లోని అదనపు ఈవీఎంల మొదటి విడతను సోమవారం వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారిని ప్రావీణ్య మాట్లాడుతూ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో వరంగల్ తూర్పు నర్సంపేట నియోజకవర్గలకు రెండవ బ్యాలెట్ యూనిట్లు అవసరం ఉన్న దశ్య ఈసీఐఎల్ నుండి అదనంగా స్వీకరించి ఏనుమాముల మార్కెట్ మార్కెట్ లోని ల స్ట్రాంగ్ రూమ్ లో గల 300 ఈవీఎంలను వివిధ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈసీఐఎల్ ఇంజనీర్ల ద్వారా మొదటి విడత పరిశీలన,10% ఈవీఎంల మాక్ పోల్ నిర్వహించినట్లు తెలిపారు. ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్ లో ఈవీఎంలకు సంబంధించిన ఓటింగ్ యంత్రాల అనుసంధానం ద్వారా వాటి పనితీరు పరిశీలించడం జరిగిందని, ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాల మేరకు భద్రతా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ వాసు చంద్ర, ఏ ఆర్ ఓ లు, ఉప తహసీల్దార్ హనీఫ్, వివిధ పార్టీల ప్రతినిధులు, ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర కీలకం

- కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు షణ్ముగ రాజన్



నవతెలంగాణ-వరంగల్

ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని కేంద్ర సాధారణ ఎన్నికల పరిశీలకులు ఎస్.షణ్ముగరాజన్ అన్నారు. సోమవారం ఎల్బి కళాశాలలో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ లకు ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ శిబిరాన్ని ఆయన సందర్శించి కొనసాగుతున్న శిక్షణ విధానాన్ని కేంద్ర పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్.షణ్ముగ రాజన్ మాట్లాడుతూ ఈ శిక్షణ అధికారులకు అత్యంత ముఖ్యమని, శిక్షణ పొందే ఎన్నికల సిబ్బందికి ఎలాంటి సందేహాలు ఉన్నా నివృత్తి చేసుకోవాలని, తొలిసారి శిక్షణ పొందుతున్న సిబ్బంది జాగ్రత్తగా నేర్చుకోవాలని, ఎన్నికల శిక్షణలో భాగంగా తొలివిడత శిక్షణఇప్పటికే ముగిసిందని, రెండవదఫాశిక్షణ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎన్నిక నిర్వహణ విధానంలో భాగంగా బ్యాలెట్, కంట్రోలింగ్ యూనిట్, వీవీప్యాట్‌ల అమరిక తదితర అంశాల గురించి అధికా రులు సంపూర్ణ అవగాహన కలిగివుండాలని, విధి నిర్వహణలో ఉన్న అధికారులకు పోస్టల్ బ్యాలెట్ అందజేయడం జరిగిందని, శిక్షణ పొందు అధికారులు అట్టి ఓటు వినియోగానికి వీలుగా ఇక్కడే సౌకర్యవంతమైన కేంద్రాలు ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు అమర్చినట్లు వివరించారు. ఆయా రాజకీయ పార్టీల, పోలింగ్ ఎజెంట్‌లు కూడా ఇక్కడ అందుబాటులో ఉండాలని కేంద్ర పరిశీలకులు సూచించారు. శిక్షణ లో భాగంగా 278 మంది పీఓలు, ఏపీఓలు శిక్షణ పొందినట్లు అధికారులు వెల్లడిస్తు మరో రెండు రోజులు శిక్షణ కొనసాగనున్నట్లు తెలిపారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఇక్బాల్, నోడల్ అధికారి రామిరెడ్డి, మాస్టర్ ట్రైనీ సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకుందాం

నవతెలంగాణ-మట్టెవాడ



ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వచ్చే ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోని ఓటరు నమోదు శాతాన్నిపెంచాల్సిన అవసరం ప్రతి పౌరుని పైన ఉన్నదని గ్రేటర్ ఎన్నికల అధికారి, జీడబ్ల్యుఎంసి కమిషనర్ రిజ్వాన్‌బాషా అన్నారు. ఓటు, ఓటర్ల చైతన్యవంత కార్యక్రమంలో భాగంగా ఏ వి వి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు, మెప్మా సంయుక్త ఆధ్వర్యంలో ఓటర్ల చైతన్య కార్యక్రమ ర్యాలీనీ సోమవారం ఏవివి కళాశాల నుండి నిర్వహించినారు . ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. యువతతో విద్యార్థులతో తప్పనిసరి ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన ర్యాలీని ఉద్దేశించి మాట్లాడుతూ ఓటు అనేది సామర్థ్యం ఉన్న అభ్యర్థిని ఎన్నుకోవడానికి ఆయుధం లాంటిదని ప్రతి పౌరుడు తన ఆయుధాన్ని ఉపయోగించుకొని ఎమ్మెల్యేలను ఎన్నుకోవాలని అన్నారు. వరంగల్ ఈస్ట్‌నందు ఓటరుశాతం పెంచాలని అందులో భాగంగా అన్ని వర్గాలను ముఖ్యంగా యువత ఎక్కడైతే లాస్ట్ టైం ఓటింగ్ శాతం తక్కువ నమోదైన ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టిపెట్టి యువతను ఓటింగ్ వైపు మార్చేలా చూస్తామని ఇందులో భాగంగా ఈ ర్యాలీ నిర్వహిస్తున్నమని పేర్కొన్నారు.

వినూత్నంగా ఓటింగ్ సింబల్ తో నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ అధికారి కొడిమాల శ్రీనివాసరావుని అభినందిస్తున్నానని ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేయాలని కోరారు. కోడి మాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజల్లో చైతన్యం కల్పించి రాబోయే ఎన్నికల్లో వరంగల్ ఈస్ట్ లో అత్యధిక శాతం ఓటింగ్ పర్సంటేజ్ పెరగటట్లు ర్యాలీలు, ఫ్లాష్‌మాబ్‌లు, లఘు నాటికల ద్వారా ప్రజలను చైతన్య పరుస్తామని తెలిపారు.

ఈ ర్యాలీలో స్వీప్ అధికారి నర్సింహమూర్తి, భాగ్యలక్ష్మి, మెప్మా పీడీ రాజేష్, కళాశాలల ప్రిన్సిపాల్ ఎస్.సంజీవ, వి.వెంకటేశ్వరరావు, ఎన్.నవీన్, క్యాంపస్ అంబాసిడర్ జయజ్ఞ, లాజరస్ ఇతర సిబ్బంది, వాలంటీర్లు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేను పాలకుడిని కాదు.. ప్రజా సేవకుడిని : ఎర్రబెల్లి





నవతెలంగాణ-రాయపర్తి

నేను పరిపాలించే పాలకున్ని కాదు ప్రజలకు సేవ చేసే ప్రజా సేవకుని అని పంచాయతీరాజ్ శాఖ మంత్రి, పాలకుర్తి నియోజకవర్గం బీఆర్ఎస్అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావుఅన్నారు.సోమవారం మండలంలోని బంధనపల్లి, కొత్తూరు, పెర్కవేడు, కొండాపురం,ఊకల్, జగన్నాథపల్లి, సన్నూరు, వెంకటేశ్వరపల్లి, మైలారం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. మహిళలు బతుకమ్మలు, బోనాలతో ఘనంగా స్వాగతం పలికారు. మహిళల కోలాట ఆటపాటలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడ లేని అభివృద్ధి పాలకుర్తి నియోజకవర్గంలో జరిగిందన్నారు. ప్రజలు ఆలోచించి అభివృద్ధిని చూసి ఆదరించండి అని విన్నవించారు. ఇచ్చిన ప్రతిహామీని అమలు చేసి ప్రజల ప్రేమను పొందాను అని పేర్కొన్నారు. నాకు తెలిసిన రాజకీయం అంటే ఎప్పుడు ప్రజల మధ్య ఉంటూ సేవచేయడమేనని తెలిపారు. ప్రజల కష్ట సుఖాల్లో అండగా ఉండడమే కాదు కరోనావంటి విపత్తులో కూడా తెగించి పని చేశా, ఎర్రబెల్లి ట్రస్టుతో కోట్ల రూపాయలు ఖర్చుచేసి సేవాలంచను అని వ్యాఖ్యానించారు. రాయపర్తి మండల ప్రజలు ఆరుపర్యాయాలుగా ప్రతి ఎన్నికల్లో నన్ను కాపాడుతున్నారని ఉద్ఘాటించారు. మండల ప్రజలు నా కుటుంబ సభ్యులే అన్నారు. రాయపర్తి మండలం నా కన్నతల్లితో సమానమన్నారు. కేసీఆర్ హయాంలో రాష్ట్రం సస్యశ్యామలం గా తీర్చుదిద్దబడిందని వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయి అని తెలిపారు. కళ్యాణలక్ష్మి షాదీ, ముబారక్ పథకాలతో ఆడబిడ్డ వివాహాలకు ఆర్థిక సహాయం అందజేసిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అన్నారు. రైతు పెట్టుబడికి రైతుబీమా ఇవ్వడంతోపాటు రైతులు ప్రమాదవశాత్తు మరణించిన రైతుల కుటుంబాలకు రైతు బీమా పథకంతో రూ.5లక్షలు అందించిన మహనీయుడు కేసీఆర్ అని కొనియాడారు. గోదావరి జలాలను గడపగడపకు చేరేలా పక్కా ప్రణాళికతో మిషన్ భగీరథ పథకాన్ని విజయవంతం చేసిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది బీఆర్ఎస్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పురుడు పోసుకున్న ప్రతిఒక్క హామీ క్షేత్రస్థాయిలో అమలు జరిగిందని తెలిపారు. అభివద్ధిని చూసి ఓర్వలేకే ప్రతిపక్ష పార్టీలు నల్లధనాన్ని ఏరులై పారిస్తున్నారని దుయ్యబట్టారు. ప్రజాసేవ చేయడం దేవుడు ఇచ్చిన ఒకవరం అన్నారు. ధనబలంతో, కక్ష సాధింపు వ్యవహారాలతో రాజకీయం చేయాలనుకోవడం హేయమైన దుశ్చర్య అన్నారు. పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు అని గమనిస్తున్నారని తెలిపారు. ప్రతిపక్షాలు చెబుతున్న బురిడీ బూటకపు మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని ప్రతిపక్షాలు తెలుసుకోవాలని హితబోధ చేశారు. బీఆర్ఎస్ పార్టీ జెండా అధిక మెజార్టీతో గెలువనుందని రాయపర్తి మండల ప్రజల పూర్తి మద్దతు ఇవ్వాలని కోరారు.

విజయోత్సవ ర్యాలీని తలపించిన ...

మండలంలో పలు గ్రామాల్లో చేపట్టిన విస్తత ప్రచారం విజయోత్స ర్యాలీని తలపించింది. గ్రామాల్లో మహిళలు బతుకమ్మలను చేతబట్టి, బోనాలను ఎత్తుకొని, కోలాట ఆటపాటలతో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు ఘనంగా స్వాగతం పలికారు. డప్పు కళాకారుల చిందులు, డోలు వాయిద్య కళాకారుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. గ్రామ గ్రామాన యువత బైక్ ర్యాలీలతో గ్రామ పొలిమేరల నుండే స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో ఎంపీ పసునూరి దయాకర్, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉషాదయాకర్‌రావు, ఎన్నికల ఇంచార్జ్ గుడిపూడి గోపాల్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు నరసింహ నాయక్, రైతు బంధు మండల కో-ఆర్డినేటర్ సురేందర్ రావు, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగుకుమార్, పిఎసిఎస్ చైర్మన్ రామ చంద్రారెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు,సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు... పార్టీలో పెరిగిన జోష్

నవతెలంగాణ-వర్ధన్నపేట



పార్టీ అభివద్ధి కోసం అహర్నిశలు కషి చేస్తూ కష్టపడే కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉండి కాపాడుకుంటానని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ అన్నారు. సోమవారం బీఆర్ఎస్ పార్టీలోకి వివిధ పార్టీల నుండి పలువురు రమేష్ ఆధ్వర్యంలో దాదాపు 200 మంది బీఆర్ఎస్‌లో చేరారు. వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామం నుండి పలువురు బి అర్ ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ అభివద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వారు బీజేపీకి, కాంగ్రెస్‌కి రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ లో చేరాలని ఉత్సాహంతో ఉన్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఒక బలమైన శక్తి అన్నారు. పార్టీ కన్నా ప్రాంత అభివృద్ధి ముఖ్యమని వివిధ పార్టీ నుండి బిఆర్ఎస్ లోకి వచ్చిన నాయకులు తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విభజన చట్టంలోని ఒక్క హామీని అమలు చేయలేదని, దేవుని భజనలు చేస్తున్నారుగానీ నిధులు ఇవ్వడం లేదని నిరాశ చెంది నాపైఉన్న నమ్మకంతో బీఆర్ఎస్‌లో చేరారన్నారు. బీఆర్ఎస్ కుటుంబంలోని ప్రతి కార్యకర్తను సీఎం కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలో కంటికి రెప్పలా కాపాడుకుంటామని, బీఆర్ఎస్ పార్టీ వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేష్ పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారిలో కొత్తపల్లి గ్రామం నుండి అంబేద్కర్ యూత్ అసోసియేషన్ నుండి బిసుపాక అశోక్,జన్ను రమేశ్, హరీష్, రాజు, నగేష్, రాజు, అలెక్స్, విక్రమ్, తిరుమలేశ్, రాజశేఖర్, సుమన్, దేవేందర్ వీరితో పాటు పలువురు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

బాలలకు లభించిన రాజ్యాంగ హక్కులను కాపాడాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-మట్టెవాడ



నేటి బాలలే రేపటి బావి భారత పౌరులని ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షులు చుక్క ప్రశాంత్ అన్నారు. అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం శంభునిపేట ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలోని విద్యార్థులకు కలిసి అంతర్జాతీయ బాలల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో మంచి పౌరసమాజాన్ని నిర్మించడానికి ఈరోజు ఉన్నటువంటి పిల్లలే కారకులవుతారని పిల్లల స్థాయిలోనే వారు శారీరకంగా మానసికంగా ఉన్నతంగా ఎదగడానికి కావాల్సిన అన్ని సదుపాయాలను సమకూర్చవలసిన బాధ్యత, అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుతం పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలు బాల్యవివాహాలు జరగడం, బాల కార్మికులుగా మగ్గిపోవడం, లైంగికవేధింపుల గురికావడం, భిక్షాటనకు పిల్లలను ఉపయోగించడం, మొదలైన వాటి నుండి బాలలను రక్షించాలని అన్నారు . బాలలందరికీ విద్య ఈనాటికి నెరవేరని కలగానే మిగిలిపోయిందని, ఇంకా బాలకార్మిక వ్యవస్థ కొనసాగుతున్నదని అన్నారు. బాలల ఆరోగ్య సంరక్షణ పోషకాహారం విషయంలో ప్రభుత్వం దష్టి పెట్టాలన్నారు. పాఠశాలలో కనీస సౌకర్యాలు లేకపోవడం వలన బాలల తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలలు పంపించడం లేదని అన్నారు. ఆరోగ్యవంతమైన వాతావరణంలో జీవించే పరిస్థితులను కల్పించాలన్నారు. బాలలపై కొనసాగుతున్న అరాచకాలను అరికట్టాలని అన్నారు. ప్రపంచ భవిష్యత్తు నేటి బాలల చేతుల్లో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్, అక్షయ్, అర్జున్, రాకేష్, మహేష్, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలి

- **ఎలక్షన్ కమిషనర్ అబ్జర్వర్ రవిష్ గుప్తా**

నవతెలంగాణ-ధర్మసాగర్

ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలని ఎలక్షన్ కమిషనర్ అబ్జర్వర్ రవిస్‌గుప్తా సూచించారు. మండల కేంద్రంలోని బాలికల పాఠశా లను సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఎలక్షన్ జరిగే ప్రదేశాలను నిశితంగా అక్కడున్న మౌలిక వసతులను స్వయంగా పరిశీలించి, అక్కడ పరిస్థితులను చక్కదిగాలని ఎంపీడీవో జోహార్‌రెడ్డికి కార్యక్రమంలో వారితోపాటు స్థానిక స్టేషన్‌హౌస్ ఆఫీసర్ శ్రీధర్‌రావు, ఎస్సై రాజు, ఎలక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఓటు హక్కును వినియోగించుకోవాలి

- **జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



నవతెలంగాణ-సుబేదారి

ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియో గించు కో వాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అ న్నారు. సోమవారం హను మకొండ కలెక్టర్ కార్యాల యంలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ , ఓరుగల్లు కన్జుమర్ ప్రొటెక్షన్‌కౌన్సిల్ సంయుక్తంగా రూపొందించిన కరప త్రాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల వద్ద తప్ప కుండా ఓటువేస్తామని హామీతీసుకునే విధంగా రూపొందించిన ఈ కరప త్రాన్ని సంతకం చేయించుకుని వాటిని తిరిగిపాఠశాల ఉపాధ్యాయులకు ఇ చ్చేవిధంగా రూపొందించడం జరిగింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటుహ క్కు వజ్రాయుధం వంటిదని, అవినీతికి పాల్పడకుండా, సేవాదక్పథం, నీతి నిజాయితీగల అభ్యర్థుల ఓటువేయాలని ఈ కరపత్రం విద్యార్థులు, తల్లిదం డ్రులకు సూచిస్తుంది. ఈ కరపత్రఆవిష్కరణ కార్యక్రమంలో సీనియర్ సి టీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రిటైర్డ్ డిఎస్‌పి దామెర నర్సయ్య, కార్యదర్శి తేరాల యుగంధర్, ఓరుగల్లు కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌ న్సిల్ అధ్య క్షులు, సిడబ్ల్యుసి సభ్యులు కజాంపురం దామోదర్, ఉపాధ్యక్షులు నాగులగాం నర్సయ్య, సభ్యులు చెన్నూరు యాదగిరి, సదానందం, లింగారెడ్డి, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దాస్యంకు వెలమ సంఘం మద్దతు

- **సన్మానించిన కొక్కిరాల రవీందర్‌రావు ఘన సన్మానం**

నవతెలంగాణ-నయీమ్ నగర్

పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థి దా స్యం వినయ్‌భాస్కర్‌కు కొక్కిరాల రవీందర్‌రావు ఆధ్వర్యంలో వెల మసంఘం ఏఏఆర్ కన్వెన్షన్ హా ల్లో సోమవారం ఆత్మీయ సమ్మేళ నంలో ఏకగ్రీవంగా సంపూర్ణ మ ద్దతు తెలిపి హామీఇచ్చారు.



మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయస్థానము, హన్మకొండ
I.A. 93 OF 2022
I.A. 94 OF 2022
IN O.S. 3533 OF 2022

Between :-
చింతిరెడ్డి సూర్యప్రకాశ్ మరియు మరొకరు ...వాదులు
మరియు
బాషబోయిన పోశాలు మరియు ఇతరులు ...ప్రతివాదులు

సమన్లు & నోటీసులు

To,
R1 & D1) భాషబోయిన పోశాలు, మల్లయ్య, వృత్తి : వ్యవసాయము, 9-151/3, ఎల్లారెడ్డిపల్లి గ్రామం, వెంకటాపూర్ మండలం, ములుగు జిల్లా
R3 & D3) మేకల సుష్మ, తిరుపతి రెడ్డి, 4-60, దామెర గ్రామం, ఆత్మకూర్ మండలం, హన్మకొండ జిల్లా.

ఇందుమూలంగా తెలియచేయునది ఏమనగా పైన తెల్పిన వాదులు పైన తెల్పిన గౌరవ న్యాయస్థానము నందు తమ ఆస్థిపై మీ నుండి ఎలాంటి సమస్య రాకుండా ఉండుటకు గాను మీపై దావా వేసియున్నారు. అట్టి దావా నందు ఒకటక ప్రతివాది అయిన బాషబోయిన పోశాలు మరియు మూడవ ప్రతివాది అయిన సుష్మలు గౌరవ న్యాయస్థానం నుండి I.A. 93 OF 2022, I.A. 94 OF 2022 నందు నోటీసులు మరియు O.S. 3533 OF 2022 నందు సమన్లు ఎన్ని సార్లు పంపినను తీసుకోకుండా తిరస్కరిస్తున్నందున గౌరవ న్యాయస్థానం వారు పత్రికా ప్రకటణకు ఆదేశించినారు.

కావున మొదటి మరియు మూడవ ప్రతివాదులైన మీకు తెలియచేయునది ఏమనగా తేది. 07-12-2023 రోజున ఉదయం 10:30 గం॥లకు మీరు స్వయంగా గాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరు కాగలరు. లేనిచో పై దావాను మీ పరోక్షమున విచారింపబడును.

// న్యాయస్థానం వారి ఆదేశాలతో//
సి. విద్యాసాగర్ రెడ్డి
అడ్వకేట్
ఇ.నెం. 1-7-427/1, రెవెన్యూకాలనీ
హనుమకొండ, సెల్ : 98491 69060

మహారాజశ్రీ నాల్గవ అదనపు జూనియర్ సివిల్ న్యాయస్థానము, హన్మకొండ
O.S. 553 OF 2023

Between :-
లోక పావని రెడ్డి మరియు మరొకరు ...వాదులు
మరియు
టు హోం సో ఎవర్ మరియు ఇతరులు ...ప్రతివాదులు

బహిరంగ ప్రకటణ

పైన తెలిపిన వాదులు అయిన లోక పావని రెడ్డి మరియు సుభాష్ చందర్ రెడ్డి గార్ల తండ్రి అయిన సొల్లేటి జగన్ మోహన్ రెడ్డి గారు 2014 సం॥ నుండి కనబడుట లేదని మరియు అతని వివరాలు తెలియకపోవటం వలన సదరు సోల్లేటి జగన్ మోహన్ రెడ్డి గారు చట్టబద్ధంగా జీవించి లేదని తీర్పు కోరుతూ పైన తెల్పిన గౌరవ న్యాయస్థానము నందు దావా వేసి యున్నారు. అట్టి దావా విషయమై ఎవరికైననూ ఎలాంటి అభ్యంతరాలున్నచో మరియు సదరు సొల్లేటి జగన్ మోహన్ రెడ్డి గారు జీవించి యున్నట్లు ఎవరికైననూ సమాచారమున్నచో పైన తెల్పిన గౌరవ న్యాయస్థానము నందు తేదీ. 4-12-2023 రోజున ఉదయం 10:30 ని॥లకు స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని హాజరై వారి యొక్క అభ్యంతరాలను తెలియపర్చవలసిందిగా న్యాయస్థానం వారు ఆదేశించనైనది. లేనిచో పై దావాను వాది కోరిన విధంగా తీర్పు వెలువరింపబడును

// న్యాయస్థానం వారి ఆదేశాలతో//
సి. విద్యాసాగర్ రెడ్డి
అడ్వకేట్
ఇ.నెం. 1-7-427/1, రెవెన్యూకాలనీ
హనుమకొండ, సెల్ : 98491 69060

కార్మికులను కంటికి రెప్పలా కాపాడుకుంటా : దాస్యం



నవతెలంగాణ-హన్మకొండ

జిల్లాలోని కార్మికులందరినీ కంటికి రెప్పలా కాపాడు కుంటానని కార్మిక సంఘాల నాయకులు అందరూ సం ఘటితంగా పనిచేసి మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ ను గెలిపించాలని బీఆర్ఎస్, అభ్యర్థి ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయభాస్కర్ కోరారు. సోమవారం హనుమ కొండ జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో భవన ని ర్మాణ రంగాల కార్మిక సంఘం వరంగల్ పశ్చిమ నియో జకవ ర్గం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ కార్యక్ర మా నికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ హాజరై మాట్లాడుతూ అభివద్ధి,సంక్షేమ పథకా లు అందిస్తూ ముందుకు సాగుతుందని అన్నారు.ఒకరి కోసం అందరం అందరి కో సం ఒకరు అనే నినాదం తో సంఘాలు సంఘటి తంగా పనిచేయాలన్నారు. కార్మికు ల కోసం కార్మిక దినోత్స వాన్ని ఒకరోజు జరుపుకుం టే మనదగ్గర కార్మిక మసో త్సవం పేరుతో నెల రోజులు జరుపుకున్న ఘనత వరం గల్ పశ్చిమ నియో జకవ ర్గానికి దక్కిందన్నారు. కార్మి క మాసోత్సవంలో ఉచిత వైద్యశిబిరాలను ఏర్పాటు చే సి కార్మికులందరికీ ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిం చామని తెలిపారు. అందులో భాగంగా 11 మందికి క్యాన్సర్‌బారిన పడితే అందులో 9 మందికి చికిత్స పొం దారన్నారు. కార్మికులందరూ ఆర్థికంగా ఆరోగ్యపరంగా చితికిపోయారని వారిని ఆరోగ్యంగా ఉన్నత స్థానానికి తీసుకురావడానికి వారిని వైద్య పరంగా ఆరోగ్యపరంగా నిశ్నాతులుగా తీర్చిదిద్దడానికి ఎంతగానో కృషి చేశానన్నా రు. మట్టి పని చేసే కార్మికుల కొడుకులు మట్టి పని చే యకుండా ఉండేందుకు ఎన్నో కార్యక్రమాలను రూపొం దించామని తెలిపారు. అందులో కార్మికుల పిల్లల్లో 11 మంది మెడిసిన్‌సీట్లు, 20పైగా ఐఐటీ సీట్లు సాధించా రన్నారు. వారికి ఆర్థిక సహాయం కూడా అందించానని తెలిపారు.పశ్చిమ నియోజకవర్గంలో 23 వేల మందికి లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు చేయించాలని, అందులో 5300 వరకు క్లేయిమ్ చేయించానని, మొత్తం రూ. 43 కోట్ల 25 లక్షలు ఫండింగ్ వచ్చిందన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం కోసం 2000 గజాల్లో స్థలం ఏర్పాటు చేశామని,నిర్మాణానికి కూడా రూ. 2కోట్ల కేటాయించానని తెలిపారు.ప్రతిపక్షాల మా యమాటలు నమ్మి మోసపోవద్దని,మోసపోతే గోసపడ తారన్నారు.ఇప్పటికే స్కిల్ డెవలప్మెంట్ ద్వారా రాష్ట్రం లో 8,16,000 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వచ్చాయని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అందరూ ఒ క్కొక్క కేసీఆర్,ఒక్కొక్క వినయ్ భాస్కర్ ల ఈ పది రోజు లు పనిచేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మీ అందరి సహకారంతో గెలిచిన తర్వాత ఐదేళ్లపాటు మీకు సేవకుడిగా పనిచేస్తానని అన్నారు.కెసిఆర్ భరోసా ద్వారా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, దేశంలోనే నెంబర్‌వన్ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం తయారై దేశాని కే రోల్ మోడల్ అయిందని తెలిపారు.కార్మిక సంఘం అంతా కూడా వినయ్ భాస్కర్‌కు సంపూర్ణ మద్దతు ప్రక టించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ తాళ్ల పల్లి జనార్దన్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు ఎండి సాదిక్,టౌన్ అధ్యక్షుడు సిరికొండ బిక్షపతి, రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఏంజాల మల్లేశం,గుంటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తేలు సారంగపాణి, జిల్లా నాయకులు శివకుమార్, రా జు, నారాయణగిరి రాజు, రమేష్, కష్టయ్య, జాక్సన్, కొండయ్య ప్రసాద్, వెంకటేశ్వర్లు, రఘుపతి రెడ్డి, రాజ య్య, రఫీ, సతీష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

పథకాలు కొనసాగాలంటే... బీఆర్ఎస్ ప్రభుత్వమే రావాలి

బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



నవతెలంగాణ-నడికూడ

తెలంగాణలో అమలులో ఉన్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వమే రావాలని పరకా ల బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. సోమవారం నడికుడ మండలం రామకష్ణాపురం, కంఠా త్మకూర్ గ్రామాల్లో అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ప్రచా రం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా ధ ర్మారెడ్డి మాట్లాడుతూ దేశంలోని పేదలకు సంక్షేమ ఫలాలు అందాలి, వ్యవసాయం, పారిశ్రామికం అభి వృద్ధి చెందాలన్నారు. భారత్‌ను ప్రపంచ ఆహార మార్కెట్‌గా మార్చాలన్నదే కేసీఆర్ సంకల్పమని పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో తమదే విజయమని, ఖచ్చితంగా అధికారంలోకి వస్తామని, మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ధీ మావ్యక్తం చేశారు. పదేండ్ల బీఆర్ఎస్ ప్ర భుత్వ పా లనలో తెలంగాణ సుభిక్షంగా ఉందని ప్రతి ప క్షాల మాటలను నమ్మి ప్రజలు మోసపొవద్దని సూచిం చారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ముఖ్యమంత్రి ఎవరనేది వారికే స్పష్టత లేదన్నారు. ఆరు నెలలకు ఒక సీఎం మారుతాడని అలాంటి కాంగ్రెస్ పార్టీని ఇంటింటి పంపించాలని కోరారు. టీఆర్ఎస్ పార్టీ పెట్టి 14 ఏళ్ల కొట్లాడితే తెలంగాణ వచ్చింది. ఈ 14 సంవత్సరాల్లో కూడా తెలంగాణ ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు. టీఆర్ఎస్ పార్టీని చీల్చేందుకు కుట్రలు చేసింది. తెలంగాణ వచ్చినంక బీ ఆర్ఎస్ అధికారంలోకి వచ్చింది. ప్రజా సంక్షేమానికి పె ద్దపీట వేసింది. విధి వంచితులకు రూ. 2 వేల ఆసరా పె న్షన్‌లు ఇస్తున్నం. లక్షల మందికి కంటి వెలుగు కార్య క్రమం కింద కంటి పరీక్షలు చేసినం. ప్రభుత్వ దవాఖా నల పుట్టిన పిల్లలకు కేసీఆర్ కిట్‌ఇస్తున్నామని, అబ్బాయి పుడితే రూ. 12వేలు, అమ్మాయి పుడితే రూ. 13 వేలు ఇస్తున్నాము, ఆడపిల్ల పెండ్లికి కళ్యాణలక్ష్మి పేరుతోటి ల క్ష రూపా యలిస్తున్నం. చేనేత కార్మికులకు 50 శాతం ధరకే నూలు, రంగులు ఇచ్చి ఆదుకుంటున్నం. గీత కా ర్మికులను ఆదుకుంటున్నం. ముదిరాజ్ బిడ్డలను, చేపలు పట్టే గంగపుత్రులను కాపాడుకుంటున్నం,యాదవ సో దరులకు లక్షలాదిగా గొర్రెలను పంపిణీ చేశామని రైతు లపై పన్నులు వేయడంలేదని, రైతాంగానికి రైతుబంధు, కరెంటు ఉచితంగా ఇస్తున్నామని, రైతు చనిపోతే రూ. 5 లక్షల బీమా ఇస్తున్నం, రైతులు పండించిన వడ్లను ప్రభు త్వమే కొంటున్నది. ఇవన్నీ మీరు గమనించాలని అని ఎ మ్మెల్యే కోరారు.

50 ఏళ్ల కాంగ్రెస్ పాలనల తెలంగా ణకు ఎంత అ న్యాయం జరిగిందో,ఎలా ఉంధో గుర్తు చేసుకోవాలని అ న్నారు.ఆగంకాకండి ఓటు వేసే ముం దు 10 ఏండ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభి వృద్ధి, సంక్షేమాన్ని గమనించాలనికోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతిని ధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభి మానులు తదితరులు పాల్గొన్నారు.

మనస్థాపంతో మహిళ ఆత్మహత్య

నవతెలంగాణ-ఖానాపురం

కుమారుని ప్రేమను అంగీకరించి పెద్ద మనుషుల మధ్య వివాహ నిశ్చయం చేయకమును పే తల్లిదండ్రుల మాట తిరస్కరించి ప్రేయసితో పారిపోయి ప్రేమ వివాహం చేసుకోవడంతో మ నస్థా పానికి గురైన పెళ్లి కు మారుని తల్లిఆత్మ హత్యకు పాల్పడిన సంఘటన మండ లంలోని కీర్యా గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై మాధ వ్‌గౌడ్ అందించిన వివరాల ప్రకారం మండలంలోని కీర్యాతండాకు చెందిన భూక్యఈర్య, నర్సమ్మల కుమారు డు భూక్య నరేష్ అదేతండాకు స్వాతి అనే అమ్మాయితో ప్రేమలో ఉన్నారు. విషయం తల్లిదండ్రులకు తెలిసి ప్రే మ వివాహాన్ని అంగీకరించి పెద్దమనుషుల సమక్షంలో వివాహ నిశ్చయం చేసుకునే తరుణంలో తల్లిదండ్రుల మాట తిరస్కరించి భూక్య నరేష్ ప్రేయసిస్వాతితో పారి పోయి ప్రేమ వివాహం చేసుకున్నారు.

విషయం తెలిసి న నరేష్ తల్లి నరసమ్మ మనస్థాపానికి గురై మద్యానికి బానిసయింది. నవంబర్ మాసం 11వ తేదీన ఉదయం సుమారు 10గంటల ప్రాంతాన గడ్డి మందు సేవించింది. అనంతరం ఇంట్లో ఉన్న కుమారుని దగ్గరికి వెళ్లి మనస్థాపానికి గురై గడ్డి మందు సేవించినట్లు తెలిపింది.నరసమ్మను వెంటనే కుమారుడు తండ్రి కలిసి వైద్య నిమిత్తం నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం నిమిత్తం ఎంజీఎం తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మతి చెందింది. భర్త ఈర్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పార్టీల ప్రతినిధుల సమక్షంలో మొదటి విడత తనిఖీ : కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

రాష్ట్ర ఎన్నికల కమిషన్ నుండి జిల్లాకు వచ్చిన 100 అదనపు బ్యాలెట్ యూనిట్లను అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సోమవారం ఫస్ట్ లెవెల్ చెకింగ్ (ఎఫ్.ఎల్.సి) మొదటి విడత తనిఖీ చేసినట్లు కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య తెలిపారు. అనంతరం ఎన్నికల నిబంధనల ప్రకారం స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గానికి సంబంధించి 290 పోలింగ్ కేంద్రాలకు అదనంగా 25% ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం) బ్యాలెట్ యూనిట్స్ (363)ల ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా కేటాయించినట్లు ఆయన వివరించారు. ఈ కేటాయింపు ప్రక్రియలో జిల్లా సహాయ ఎన్నికల అధికారి సుహాసిని, రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ నుంచి ఉడుత రవి, టిఆర్ఎస్ నుంచి రావెల రవి, బిజెపి నుంచి విజయభాస్కర్, సిపిఎం నుంచి వెంకట మల్లయ్య, ఎన్ఐసి జాయింట్ డైరెక్టర్ రాంప్రసాద్, ఏవో బి.రవీందర్, ఈడీఎం దుర్గారావు, ఎన్నికల విభాగం తహసిల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలో కోతుల పట్టివేత

నవతెలంగాణ-కొడకండ్ల



పంటపోలాలు,కూరగాయల తోటలు నాశనం,మనషులను గాయపరచి కోతుల బీభత్సం అంత ఇంత కాదు. వాటి రక్షణ నుండి మంత్రి దయాకర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ దేవరుప్పుల మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ ప్రజలకు రక్షణ కల్పిస్తున్నారు. సోమవారం మండలంలోని గిర్నితండలో కోతులను పట్టే ప్రత్యేక బోన్‌ల కోతులను బంధించి వాటిని సురక్షితంగా ఏటూరునాగారం అడవులలో వదిలేస్తున్నారన్నారు. ప్రజల బాగు కోసం ఏల సుందర్ చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమని వివిధ గ్రామాల ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నారు. పలువురు ఇక నుంచి కోతుల సమస్య మనకు తీరుతుందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజ్ కుమార్ నాయక్, బీసీ రెసిడెన్షియల్ ప్రిన్సిపాల్ సంధ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు దరావత్ వెంకన్న, మచ్చ శ్రీనివాస్, బాకి శ్యామ్ ప్రసాద్, దేవేందర్, సురేష్, గోపాల్, చందు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎంపీటీసీ బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఎంపిటిసి కేమిడి భిక్షపతి మండల పార్టీ కమిటీ ఆధ్వర్యంలో సిఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లోకి కండువ కప్పి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ సంపత్, సిరిపురం ఎంపిటిసి బర్ల మాధవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ముమ్మర ప్రచారం

నవతెలంగాణ-బయ్యారం



మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్, బయ్యారం, జగ్గుతండా పంచాయతీలలో సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇల్లందు నియిజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య చేతి గుర్తుకు ఓటు వేయాలని, 6 గ్యారంటీ కార్డులని వివరించి ముమ్మర ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తిరుమల శైలజ రెడ్డి, తిరుమల ప్రభాకర్ రెడ్డి, సూరం సుధాకర్ రెడ్డి, పట్టణాధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ బోడ రమేష్, తమ్మిశెట్టి వెంకటపతి, పగడాల శ్రీను, నాగరాజు, భూక్యా రవి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన టీఆర్ఎస్ మండల కో ఆప్షన్ మెంబర్

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలో కారుడీలా పడి హస్తం హవా సాగుతున్నందున ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని టిఆర్ఎస్ పార్టీ లోకల్ నాయకుల నాయకత్వానికి విసుగు చెంది ప్రజలు కాంగ్రెస్‌లో చేరుతున్నారు. సోమవారం మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు ప్రస్తుత కోఆప్షన్ నెంబర్ మహమ్మద్ నజీర్, దళిత రత్న అన్య చంద్రయ్య, మాజీ సొసైటీ డైరెక్టర్ అంద చంద్రయ్యతో పాటు మరి కొంతమంది పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి యశస్విని ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-దేవరుప్పుల



మండలంలోని ధర్మపురం, లక్ష్మణ్ తండాలో అనారోగ్యంతో మరణించిన చిలువేరు శ్రావణ్ కుమర్, జాటోత్ సూర్యల కుటుంబాలను ఎర్రబెల్లి దయాకర్ రావు ట్రస్టు చైర్ పర్సన్ ఉషాదయాకర్ రావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్, నాయకులు కృష్ణమూర్తి, ఇరుకుల సతీష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అభ్యర్థి ప్రచారం

నవతెలంగాణ-బయ్యారం

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అభ్యర్థి మోకాళ్ళ కృష్ణను గెలిపించాలని కోరుతూ సోమవారం మండల పరిధిలోని వెంకట్రాంపురంలో దొరన్న స్మారక భవనంలో గోడ పత్రికలు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రామచంద్రుల మురళి, నందగిరి సత్యం, బొల్లం సోమక్క, బండి ప్రభాకర్, వల్లాల బిక్షం, రావుల వెంకటమ్మ, సెగ్గం సమ్మక్క, కశన బోయిన యాదమ్మ, పూలమ్మ పాల్గొన్నారు.

మైక్రో అబ్జర్వర్ల నివేదికలు కీలకం : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్లు ఇచ్చే నివేదికలు ఎంతో కీలకమైనవని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో జనగామ, పాలకుర్తి,స్టేషన్‌గన్పూర్ నియోజకవర్గాల జనరల్ అబ్జర్వర్స్ కే.రాజమణి, రవిష్ గుప్తల ఆధ్వర్యంలో రెండో విడత (మైక్రో అబ్జర్వర్లు) ఎన్నికల విధుల ర్యాండమైజేషన్ శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ శిక్షణ తరగతుల్లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం జిల్లాలో మూడు నియోజకవర్గాల పరిధిలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ బ్యాంకులు, పోస్టల్, ఎల్ఐసి తదితర శాఖల నుండి సిబ్బందిని మైక్రో అబ్జర్వర్‌గా నియమించడం జరిగిందని చెప్పారు. వారు ఎన్నికల రోజు ఎన్నికల సరళిని పరిశీలించి నివేదికను సమర్పిస్తారని, అందుకు సంబంధించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇస్తున్నామన్నారు. ఎన్నికల విధులకు కేటాయించిన సిబ్బంది నిబద్ధతతో విధులు నిర్వహించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎన్నికల నోడల్ ఆఫీసర్స్ అనిల్ కుమార్, సయ్యద్ ఇస్మాయిల్, వినోద్ కుమార్, ఎల్డీఎం శ్రీధర్, జిల్లా అధికారులు, మైక్రో అబ్జర్వర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజల గొంతును వినిపించే అభ్యర్థులను అసెంబ్లీకి పంపండి



నవతెలంగాణ-గార్ల

అట్టడుగు వర్గాల ప్రజల సమస్యలపై ప్రజలలో ఉండి నిరంతర పోరాటాలు చేస్తున్న కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను గెలిపించి అసెంబ్లీలో ప్రజల తరపున గళం వినిపించేందుకు అసెంబ్లీకి పంపించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్య హరి నాయక్, మండల కమిటీ సభ్యులు గడ్డిపాటి రాజారావులు అన్నారు.ఇల్లందు నియోజకవర్గ సిపిఎం అసెంబ్లీ అభ్యర్థి దుగ్గి కృష్ణ గెలుపును కాంక్షిస్తూ సిపిఎం అధ్వర్యంలో పెద్ద కిష్టాపురం, సీతంపేట గ్రామాలలో కరపత్రాలతో సోమవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవులే లక్ష్యంగా పూటకొక పార్టీలు మారే బూర్జువా రాజకీయ పార్టీల నాయకులు ఆచరణ సాధ్యం కాని హామీలను గుప్పిస్తూ ప్రజలను మభ్యపెడుతున్న నాయకులను అసెంబ్లీ ఎన్నికలలో చిత్తుగా ఓడించాలని కోరారు.ప్రజల సమస్యల పరిష్కారం కొరకు నిక్కచ్చిగా నిలబడే ఆదివాసీ నాయకులు దుగ్గి కృష్ణ గెలుపునకు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పై ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ ప్రచారంలో భాగంగా ఉపాధి హామీ పనుల ప్రదేశంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కందునూరి ఈశ్వర్ లింగం, జి.వీరభద్రం, కై.బాబు, గంగావత్ సేన, చిన్న, జ్యోతి బాస్, నరసింహారావు తదితరులు ఉన్నారు.

రాష్ట్ర స్థాయిలో విద్యార్థినుల ప్రతిభ

నవతెలంగాణ-బయ్యారం



మండల పరిధిలోని నామాలపాడు ఈఎంఆర్ఎస్ పాఠశాల 9, 10వ తరగతి విద్యార్థినిలు రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్‌లో పాల్గొని 7 పథకాలను సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కె. రవిబాబు తెలిపారు. పోటీల్లో పాల్గొని యూత్ ఉమెన్స్ టీం విన్నర్ ఛాంపియన్షిప్‌ను కైవసం చేసుకున్నట్లు తెలిపారు. విద్యార్థినిలు భార్గవి, స్నేహ,కృష్ణకుమారి,భారతి సిల్వర్ మెడల్స్‌ను సాధించగా, అఖిల, దివ్య, మీరాబాయి బ్రాన్స్‌మెడల్స్‌ను సాధించినట్లు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను వైస్ ప్రిన్సిపాల్ గీత, పిఈటి విజయ నిర్మల, జిల్లా వెయిట్ లిఫ్టింగ్ ప్రెసిడెంట్ అమర్ సింగ్, వెయిట్ లిఫ్టింగ్ సెక్రటరీ సుధాకర్, అధ్యాపక బృందం అభినందించారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-చిన్నగూడూరు

శాసనసభ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని గుండంరాజుపల్లి, చిన్నగూడూరు గ్రామాలలో సోమవారం జిల్లా కలెక్టర్ శశాంక్ పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ కేంద్రాలలో మౌలిక సౌకర్యాల ఏర్పాట్లను పరిశీలించారు. ఆలస్యం చేయకుండా మౌలిక సౌకర్యాలు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఏలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. బీఎల్ఓలు పోల్ స్లిప్పులు ప్రతి ఒక్క ఓటర్‌కు అందజేయాలని సూచించారు. వీరి వెంట ఎంపీడీవో శ్యామ్ సుందర్, ఎమ్మార్వో మహబూబ్ అలీ, ఎస్సై సంతోష్, ఎంపీఓ యాకయ్య ఆర్ఐ వెంకన్న ఉన్నారు.





అంబేద్కర్ ఆశయాలను కొనసాగించేందుకు బీఎస్‌పిని గెలిపించాలి

నవతెలంగాణ-గార్ల

బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం కల్పించేందుకు కృషి చేసిన బిఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించేందుకు బిఎస్‌పి పార్టీ అభ్యర్థి బాదావత్ ప్రతాప్ నాయక్‌ను అధిక మెజారిటీతో గెలిపించాలని అ పార్టీ డివిజన్ అధ్యక్షుడు అజ్మీర వెంకన్న కోరారు. బిఎస్‌పి అభ్యర్థి ప్రతాప్‌ను గెలిపించాలని కోరుతూ మండల కేంద్రంలో సోమవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో బిఎస్‌పి పార్టీ అధికారంలోకి వస్తే విద్య,వైద్యంతో పాటు బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం సిద్ధిస్తుందని అన్నారు. ప్రజలు ఎన్నో ఆశలతో ఓట్లు వేస్తే అధికారంలోకి వచ్చి అవినీతి పాలన సాగిస్తున్న బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు కాలం చెల్లిందని వాటికి ప్రత్యామ్నయంగా రాష్ట్రంలోను, నియోజకవర్గంలోను నీలి జెండా ఎగుర బోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రచారంలో నాయకులు సంపత్, పాండు, జీవన్, వాక్య, నవీన్, లోకేష్ తదితరులు ఉన్నారు.



సీఎం కేసీఆర్‌కు కడియం కూతుళ్ల స్వాగతం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

నియోజక వర్గ కేంద్రంలో బీఆర్ఎస్ గెలుపును కోరుతూ సోమవారం జరిగిన ప్రజా ఆశీర్వాద సభకు విచ్చేసిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు, నియోజక వర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి కూతుళ్లు, కడియం ఫౌండేషన్ చైర్ పర్సన్ డాక్టర్ కడియం కావ్య ఆధ్వర్యంలో బొట్టుపెట్టి సాదర స్వాగతం తెలియజేశారు. వీరి వెంట చెల్లెళ్లు దివ్య, రమ్య కూడా ముఖ్యమంత్రిని గౌరవప్రదంగా ఆహ్వానించారు.



సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- శంకర్ నాయక్ గెలుపుకు కృషి చేయాలి

నవతెలంగాణ-గూడూరు

బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి మహబూబాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్ గెలుపు కోసం కృషి చేయాలని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, జెడ్పి కోఆప్షన్ నెంబర్ ఎండి కాసింలు అన్నారు. సోమవారం మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్ గెలుపుకై మండలంలోని కోపుల్ తండా, వెంగంపేట, నాయకపల్లి, పటి మీద తండా, గూడూరు పట్టణంలో ఎన్నికల ప్రచారం, బూత్ కమిటీతో సమావేశాలు నిర్వహించారు. సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లలో అభ్యర్థించారు.ఈ సమావేశాల్లో కటూర్ సింగ్, కమల శ్రీను, కట్ల భవాని విష్ణు, రాధా నర్సింహ నాయక్, మంగీలాల్, భాస్కర్, శోభన్ బాబు, కిషన్, రమేష్, నాగరాజు, వాగ్య, యాకుబ్ నాయకులు పాల్గొన్నారు.

హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

నవతెలంగాణ-గూడూరు

హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి స్వామి అన్నారు. సోమవారం బ్లాక్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బొద్దుగొండ, వెంగంపేట భూపతి పేట గ్రామపంచాయతీలో ఇంటింటా కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు. తదుపరి ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామివారి, సొసైటీ చైర్మన్ సల్లలింగారెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ ఏం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ నాయకులు యాకూబ్ పాషా,మాజీ మండల యూత్ అధ్యక్షులు బుడిగే సతీష్, మండల నాయకులు కన్నె బోయిన వెంకన్న, రమేష్ రెడ్డి, ఖాదర్‌లు కార్యకర్తలు పాల్గొన్నారు.



c m y k

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
మంగళవారం | నవంబర్ 21, 2023 | www.navatelangana.com

ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి : సీఐ



నవతెలంగాణ-పెద్దవంగర

30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తొర్రూరు సీఐ సత్యనారాయణ, పెద్దవంగర ఎస్సై రాజు అన్నారు. సోమవారం మండలంలోని అవుతాపురం, పోచంపల్లి గ్రామాల్లో కేంద్ర బలగాలతో కలిసి కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు నిర్భయంగా, స్వేచ్ఛగా వారికి నచ్చిన అభ్యర్థికి ఓటు వేయాలని సూచించారు. ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు, ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరిగేందుకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పోలింగ్ సమయంలో కేంద్ర బలగాలు కీలక పాత్ర పోషిస్తాయని, వారితో పాటు తమ సిబ్బంది విధులు నిర్వహిస్తామని వివరించారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటేసి వంద శాతం పోలింగ్ సాధించేందుకు సహకరించాలన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు అప్రమత్తంగా ఉంటూ ఏలాంటి ప్రలోభాలకు తావివ్వొద్దని కోరారు. కార్యక్రమంలో ఏఎస్సై కుమారస్వామి పోలీసులు పాల్గొన్నారు.

ఎపిక్ కార్డులు ఓటర్‌కు మాత్రమే ఇవ్వాలి : కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్

భారత ఎన్నికల కమిషన్ ఓటర్లకు అందజేసే ఓటర్ ఫోటో గుర్తింపు (ఎపిక్) కార్డులు ఓటరుకు మాత్రమే అందచేయాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక స్పష్టం చేశారు. సోమవారం ఐడిఓసిలోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏపిక్ కార్డులు పంపిణీ, పోలింగ్ వాహనాల కేటాయింపు వంటి అంశాలపై సంబంధిత అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. ముందుగా ఓటర్ ఫోటో గుర్తింపు కార్డులను పంపిణీ చేసే ప్రక్రియను పోస్టల్ అధికారులతో సమీక్షిస్తూ 64 వేలఎపిక్ కార్డ్‌లను బుక్ చేశామని, జారీ అయిన ప్రతీకార్డ్ వివరాలతో నివేదిక అందజేయాలన్నారు. ప్రతీకార్డ్‌ను సంబంధిత ఓటరుకు నేరుగా అందజేసీ రసీదు తీసుకోవాలన్నారు. ఓటరు అందుబాటులో లేనట్లయితే వారి కుటుంబ సభ్యులకు అందించి రసీదు తీసుకోవాలన్నారు. ఓటరు మృతి చెందినా, వారి కుటుంబం ఇల్లు మారి సమాచారం లేక మిగిలి పోయిన కార్డులను పోస్టల్ శాఖ అధికారులు కలెక్టర్ కార్యాలయంలోని ఎన్నికల విభాగంకు ఈ నెల 24వ లోపుగా అందజేసి రసీదు పొందాలన్నారు. అంతేగాని ఇతరులకు ఎవ్వరికీ ఇవ్వరాదన్నారు. ఎపిక్ కార్డ్‌ల విషయంలో సంబంధిత అధికారులు జవాబుదారీతనంతో పనిచేయాలన్నారు. అనంతరం ఎన్నికల పోలింగ్ సిబ్బంది సామాగ్రి చేరవేసే వాహనాల కేటాయింపుపై రవాణా అధికారులతో సమీక్షించారు. డోర్నకల్ నియోజకవర్గానికి 59 వాహనాలతో పాటు మరో అయిదు అదనంగా అలాగే మహబూబాబాద్ నియోజకవర్గానికి 61 వాహనాలతో మరో 5 అదనంగా ఏర్పాటు చేయాలన్నారు. మొత్తంగా 130 వరకు ప్రైవేట్ స్కూలు బస్సులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సెక్టర్ అధికారులు కూడా రెండు రోజుల పాటు వాహనాల్లో పోలింగ్ కేంద్రాలకు మొబైల్‌గా పర్యటిస్తున్నందున నియోజకవర్గానికి 32 చొప్పున రెండు నియోజకవర్గాలకు 64 వాహనాలను సమకూర్చాలన్నారు. హోమ్ ఓటింగ్ వాహనాలు అవసరమని కలెక్టర్ తెలియజేశారు. వాహనాలకు జిపిఎస్ సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, రవాణా శాఖ అధికారి వెంకన్న, నోడల్ అధికారి సురేష్, ఎన్నికల సెక్షన్ తహసిల్దార్ పవన్ కుమార్, సిబ్బంది రంజిత్, పోస్టల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మైక్రో అబ్జర్వర్లు అవగాహన పొందాలి...

మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ నిర్వహణ తీరుపై సమగ్ర అవగాహన పొందాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక ఆదేశించారు. సోమవారం ఐడిఓసిలోని కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో పోలింగ్ నిర్వహణ తీరుపై ఏర్పాటు చేసిన మైక్రో అబ్జర్వర్ల శిక్షణ కార్యక్రమానికి ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఇరా సింఘాల్‌తోపాటు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 101 డోర్నకల్ నియోజకవర్గంలో, 102 మహబూబాబాద్ సంపూర్ణ నియోజకవర్గాలు ఉన్నాయని, అలాగే ములుగు నియోజకవర్గముకు సంబంధించిన కొత్తగూడ, గంగారం, ఇల్లందు నియోజకవర్గానికి చెందిన గార్ల,బయ్యారం, పాలకుర్తి నియోజకవర్గంకు చెందిన పెద్దవంగర, తొర్రూరు మండలాలు ఉన్నాయని మొత్తంగా 773 పోలింగ్ స్టేషన్లో ఏర్పాటు చేయగా మైక్రో అబ్జర్వర్లను 106 మందిని నియమించడం జరిగిందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో నోడల్ అధికారి సూర్యనారాయణ, లీడ్ బ్యాంకు మేనేజర్ సత్యనారాయణమూర్తి, జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలకు బార్కేడింగ్ చేయించాలి...

ప్రహరీ లేని పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల భద్రతకు తప్పనిసరిగా బార్కేడింగ్ చేయాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. సోమవారం పోలింగ్ కేంద్రాల వసతుల కల్పనలను పరిశీలించేందుకు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ మహబూబాబాద్ మండలంలోని వి.ఎస్.లక్ష్మీపురం గ్రామంలోని హై స్కూల్‌ను సందర్శించారు. మన ఊరు-మన బడి ప్రణాళికలో పాఠశాలకు అభివృద్ధి పనులు మంజూరైనప్పటికీ చేపట్టకపోవడం పై అసంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినందున బార్కేడింగు తప్పని సరిగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ భగవాన్ రెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

యశస్విని గెలుపుకై గడపగడపకు ప్రచారం



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని గెలుపు కోరుతూ మండలంలోని వెలికట్ట గ్రామంలో కాంగ్రెస్ నాయకులు, భారత కమ్యూనిస్టు పార్టీ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డి గెలుపుకై ప్రచారం నిర్వహించారు. వెలికట్ట కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ప్రతికంఠ దేవేందర్ రాజ్ ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ 6 గ్యారంటీలను వివరించారు. యశస్విరెడ్డి గెలుపు తథ్యమని, గెలుపు కోసం పనిచేస్తున్న ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోమల దామోదర్ రావు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి బందు మహేందర్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు దీకొండ శ్రీనివాస్, గ్రామ ఉప సర్పంచ్ దికొండ యాకన్న, ప్రచార కమిటీ బాధ్యులు దీకొండ సంపత్, సీనియర్ నాయకులు చామకూరి సోమయ్య, భోగ ఈశ్వరయ్య, అనంతపురం వెంకన్న గౌడ్, బంధు వెంకన్న, సంజీవ, మల్లేష్, వీరమనేని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నియామకం



నవతెలంగాణ-గూడూరు

మహబూబాబాద్ కాంగ్రెస్ జిల్లా ప్రచార కమిటీ చైర్మన్‌గా వేం వాసుదేవారెడ్డిని నియమిస్తూ నియామక పత్రాన్ని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ఆదివారం అందజేశారు. మండలంలోని తీగలవేణి గ్రామ ఎంపీటీసీ, ఉమ్మడి వరంగల్ జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు వేం వాసుదేవారెడ్డిని నియమించారు. సుధీర్ఘ కాలంగా కాంగ్రెస్‌లో సేవలందిస్తూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎంపీటీసీల సమస్యల పరిష్కారంపై నిరంతరంకృషి చేశారు. పిసిసి ఆదేశాల మేరకు జరగనున్న ఎన్నికల దృష్ట్యా మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నియమించారు. పార్టీ నియమం నిబంధనల ప్రకారం పార్టీ గెలుపు కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.

స్వతంత్ర అభ్యర్థి ప్రచారం ముమ్మరం



నవతెలంగాణ-గూడూరు

మహబూబాబాద్ నిజకవర్గంలో రెబల్ అభ్యర్థిగా బరిలో ఉన్న గూడూరు మండల కేంద్రానికి చెందిన నునవత్ రమేష్ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. సోమవారం ప్రచారంలో భాగంగా రమేష్ తనకు కేటాయించిన ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని మహబూబాబాద్ టౌన్, కేసముద్రం, గూడూరు మండలంలోని లైన్ తండ, వంపుతండ, బొందల గడ్డ, అయోధ్యపురం, గాజులగట్టు, మదనాపురం గ్రామాలలో ప్రచారం చేపట్టారు.

మరిపెడలో వాహనాలు దారి మళ్లింపు

- తొర్రూరు డీఎస్పీ జి.వెంకటేశ్వర బాబు

నవతెలంగాణ-మరిపెడ

సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాదం సందర్భంగా మరిపెడలో వాహనాలు దారి మళ్లింపు చేస్తున్నట్లు తొర్రూరు డిఎస్పి జి.వెంకటేశ్వర బాబు తెలిపారు. సోమవారం ఆయన తెలిపిన వివరాలు... సీఎం కెసిఆర్ పర్యటన మరిపెడ (బంగ్లా)లో ఉన్నందున 21న మధ్యాహ్నం ఓంటి గంట నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఖమ్మంనుండి వరంగల్ (ఎన్‌హెచ్-563)రూట్, మహబూబాబాద్ నుండి సూర్యపేట (ఎన్‌హెచ్-365)రూట్ వెళ్ళు ప్రయాణికులకు ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు పేర్కొన్నారు. తొర్రూర్ నుండి ఖమ్మం వెళ్లే వారు ఆనేపురం స్టేజి వద్ద కుడివైపు డైవర్షన్ తీసుకొని ఆనేపురం గ్రామం మీదుగా గిరిపురం క్రాస్ రోడ్డు వద్ద సూర్యాపేట మెయిన్ రోడ్డుమీదుగా కార్గిల్ సెంటర్ మరిపెడ బంగ్లా మీదుగా ఖమ్మం వెళ్లాలన్నారు. ఖమ్మం నుండి తొర్రూర్ వెళ్ళే వారు కార్గిల్ సెంటర్ మరిపెడ (బంగ్లా), ఎడమ వైపు డైవర్షన్ తీసుకొని సూర్యాపేట మెయిన్ రోడ్డుమీదుగా గిరిపురం ఎక్స్ రోడ్ వద్ద కుడివైపు డైవర్షన్ తీసుకొని ఆనేపురం గ్రామం మీదుగా తొర్రూర్ మెయిన్ రోడ్ మీదుగా వెళ్లాలని సూచించారు. మహబూబాబాద్ నుండి తొర్రూర్ వెళ్ళు వారు కార్గిల్ సెంటర్ మరిపెడ (బంగ్లా), ఎడమ వైపు డైవర్షన్ తీసుకొని సూర్యాపేట మెయిన్ రోడ్డు మీదుగా గిరిపురం ఎక్స్‌రోడ్ వద్ద కుడివైపు డైవర్షన్ తీసుకొని ఆనేపురం గ్రామం మీదుగా తొర్రూర్ మెయిన్ రోడ్ మీదుగా వెళ్లాలన్నారు. తొర్రూరు నుండి మహబూబాబాద్ వెళ్ళు వారు నెల్లికుదురు మీదుగా, ఎల్లంపేట స్టేజి వద్ద ఎడమవైపు డైవర్షన్ తీసుకొని ఉల్లేపల్లి మీదుగా వెళ్లాలని తెలిపారు. దంతాలపల్లి గ్రామం, అబ్బాయిపాలెం గ్రామం అండ్ తానంచెర్ల గ్రామాల వద్ద, తిరుమలాయపాలెం మండలంలోని పిండిప్రోలు గ్రామ శివారులో భారీ వాహనాలు నిలిపివేయబడుతాయన్నారు. మరిపెడ పట్టణంలో భారీ వాహనాలకు అనుమతి లేదు. కావున సూర్యాపేట నుండి మహబూబాబాద్ మెయిన్‌రోడ్డు (ఎన్‌హెచ్-365)రోడ్డు పై వెళ్ళువారు,ఖమ్మం నుండి వరంగల్ మెయిన్ రోడ్ (ఎన్‌హెచ్-563)పై వెళ్ళు వారు ట్రాఫిక్ మళ్లింపుకు సహకరించాలని కోరారు.

ఎర్రబెల్లి గెలుపు కోసం కృషి చేయాలి

- ఎంపీటీసీల ఫోరం జిల్లా కన్వీనర్ రవీందర్ నాయక్

నవతెలంగాణ-పెద్దవంగర

రాబోయే ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపు కోసం కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని ఎంపీటీసీల ఫోరం మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ బానోత్ రవీందర్ నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మతో కలిసి గిరిజన నాయకులతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే రాష్ట్రంలోని గిరిజన తండాలు అభివృద్ధి చెందాయని చెప్పారు. గత పాలకుల హయాంలో గిరిజన తండాలు అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేదని విమర్శించారు. తండాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే ఉండేవని, సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో నేడు గ్రామాలకు ధీటుగా తండాలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని పేర్కొన్నారు. గిరిజనులకు రిజర్వేషన్లు పెంచిన ఘనత కూడా సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు మద్దతుగా నిలవాలని కోరారు. ఈ నెల 30న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో పాలకుర్తి గడ్డపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జాటోత్ హేమని నాయక్, గోపాల్ నాయక్, సర్పంచులు పటేల్ నాయక్, రాజేందర్ నాయక్, దేవేందర్ నాయక్, ఫుల్ సింగ్ నాయక్, బాలు నాయక్, సోమన్న నాయక్, పటేల్ నాయక్, దస్రు నాయక్, వెంకన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ ముస్లింల ప్రచారం



నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలో ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు కు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ విభాగం మండల అధ్యక్షులు సాజీద్ అలీ ఆధ్వర్యంలో సోమవారంరాత్రి మైనార్టీ ముస్లిం నాయకులు కేసీఆర్ మ్యానిఫెస్టో ప్రచారం నిర్వహించారు. బ్యాలెట్ పై నాలుగో నంబర్ పుట్ట మధును ఆదరించాలని కోరారు. ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన లేని వాళ్లు కూడా ప్రజలను మో సం చేయడానికి ఓట్ల కోసం వస్తున్నారని, అసమర్థ నాయకులను నమ్మద్దని అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలను ఏనాడూ పట్టించుకోని నాయకునికి ఓటు తో సమాధానం చెప్పాలని అన్నారు. పుట్ట మధు గెలుపు కోసం మైనార్టీ ముస్లింలు ఒక నిర్ణయానికి వచ్చారని, ముస్లింల అభ్యున్నతికి పాటుపడిన కేసీఆర్‌ను గెలిపిస్తామని అన్నారు. ముస్లిం నాయకులు ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్ అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీపతిబాపు,మైనార్టీ నాయకులు అక్బర్ ఖాన్,అన్వర్ ఖాన్,జాఫర్ ఖాన్,ఇస్తాక్,సలీం, ఖమర్, జుబేర్,ఆదిల్, కౌబిన్ తో పాటు సీనియర్ నాయకులు ఆన్కారి ప్రభాకర్, కలికోట దేవేందర్,జాడి గట్టయ్య,పెండ్యాల నరసింహ స్వామి, దుర్గం పోచయ్య,లింగాల ప్రభు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



దళితులకు కాంగ్రెస్ పార్టీ పెద్దపీట

● భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షుడు దండు

నవతెలంగాణ-మల్హర్‌రావు

అవినీతి పాలనను అంతం చేయడమే కాంగ్రెస్ పార్టీ ఏకైక లక్ష్యమని, దళితులకు కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తోందని భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షుడు దండు రమేష్ అన్నారు. సోమవారం మంథని నియోజకవర్గంలో ఉన్న అన్ని మండలాల దళిత కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులతో ముఖ్య సమావేశం నిర్వహించారు. దళితులకు కాంగ్రెస్ గతంలో చేసిన,అధికారంలోకి రాగానే చేసుబోయో సంక్షేమ పథకాలపై వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేళ్లలో దళితులను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేసే పథకాలపై గ్రామాల్లో విస్తతంగా ప్రచారం చేయాలన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీని కేసీఆర్ విమర్శిస్తే తెలంగాణలో ఉన్న ఆడపడుచులందరిని విమర్శించినట్లే అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను బీఆర్ఎస్ విస్మరించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన వెంటనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల ఎస్సి సెల్ అధ్యక్షులు పాల్గొన్నారు.



'సీతక్క గెలుపే లక్ష్యం గా పనిచేయాలి'

నవతెలంగాణ-మంగపేట

ప్రతి కార్యకర్త సీతక్క గెలుపే లక్ష్యంగా పని చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మైల జయరాంరెడ్డి పిలుపునిచ్చారు. ఎన్ని కల ప్రచారంలో భాగంగా సోమవారం మండలంలోని బండారుగూడెం, బ్రహ్మణపల్లి గ్రామాల్లో పర్యటించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్ర ప్రజల కోసం చేపట్టబోయే సంక్షేమ పథకాల గురించి జయరాంరెడ్డి ప్రజలకు వివరించారు. అనంతరం బండారుగూడెం, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు సున్నం అనందం ఆధ్వర్యంలో సుమారుగా 80 మంది కాంగ్రెస్ పార్టీ సిద్ధంతలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరారు. జయరాంరెడ్డి వారికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి సీతక్క గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, గ్రామ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మీ ఆడబిడ్డను.. ఆశీర్వదించండి

● బీఆర్ఎస్ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి



నవతెలంగాణ -తాడ్వాయి

మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని, ఈ ప్రాంత రుణం తీర్చుకుంటా, మీ ఆశీర్వాదాలు నన్ను ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబెట్టాయి, మరోసారి ఆశీర్వదిస్తే అభివృద్ధి ఏంటో చూపిస్తానని బీఆర్ఎస్ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడి నాగజ్యోతి అన్నారు. సోమవారం మండలంలోని కొండపర్తి, లవ్వాల, కామారం, కాల్వపెల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ... జెడ్పీటీసీగా గెలిపించి ఆశీర్వదించడం వల్ల, ఈ ప్రాంతంలో కొంత మేరకు అభివృద్ధి చేయగలిగానని అన్నారు. ఎమ్మెల్యేగా ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే వేగంగా అభివృద్ధి చేసి ఈ ప్రాంత రుణం తీర్చుకుంటానని అన్నారు. మూడోసారి అధికారంలోకి రానున్నది బీఆర్ఎస్ అన్నారు. అధికార పార్టీతోనే ఉంటేనే ములుగు నియోజకవర్గం వేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ ప్రాంతానికి పోడు పట్టాలు ఇప్పించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్దేనని అన్నారు. గిరిజనేతరులు కూడా పోడు పట్టాలు ఇప్పించేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. అసైన్డ్ భూములపై పూర్తిస్థాయి హక్కులు కల్పించేందుకు బీఆర్ఎస్ మేనిఫెస్టోలో పొందుపరిచినట్లు వెల్లడించారు. బీఆర్ఎస్ మేనిఫెస్టో అందరికీ వివరించారు. గ్యారెంటీ లేని కాంగ్రెస్ పార్టీ వారు, ఆరు గ్యారెంటీలు ఎలా ఇస్తారని నాగజ్యోతి విమర్శించారు. కాంగ్రెస్ వస్తే మూడు గంటలే కరెంటు ఇస్తామంటున్నారని, 24 గంటల కరెంటు కావాలా మూడు గంటల కరెంటు కావాలా ప్రజలే తెలుసుకోవాలన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు, మహిళలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో ఆదరించాలి

● ఆరు గ్యారంటీలపై జోరుగా ప్రచారం

నవతెలంగాణ-మల్హర్‌రావు

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితేనే పేదల జీవితాల్లో వెలుగులు నిండుతాయని, తెలంగాణ కాంగ్రెస్ మేనిపేస్టో చైర్మన్, మంథని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును భారీ మెజార్టీతో గెలిపించాలని భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షుడు దండు రమేష్, ఎంపీపీ మలహల్‌రావు, మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు కొండ రాజమ్మ కోరారు. సోమవారం మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య ఆధ్వర్యంలో శాత్రజ్‌పల్లి, మల్లారం, పెద్దతూండ్ల గ్రామాల్లో కాంగ్రెస్ గ్యారంటీ పథకాలని వివరించారు. బీఆర్ఎస్ దొంగ హామీ లు, మాయమాటలు నమ్మకూడదని అన్నారు. మంథని నియో జకవర్గంలో విద్య, వైద్యంకు శ్రీధర్‌బాబు పెద్దపీట వేశారన్నారు. ఎంపీటీసీ ఏనుగు నాగరాని, నాయకులు రాజిరెడ్డి, కేశారపు చెంద్రయ్య, మంత్రి రాజా సమ్మయ్య, రావుల రవి, కుంట సది, ఆకుల ఓదెలు, సెవెందర్, రాహుల్, మేనం సతీష్, శ్రీనివాస్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీధర్‌బాబును గెలిపించాలి :గౌడ సంఘం

పార్టీలకతీతంగా ప్రజలందరూ ఏకమై మంథని ఎమ్మెల్యేగా తెలంగాణ కాంగ్రెస్ మేని ఫెస్టో చైర్మన్, మంథని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును అత్యధిక మెజార్టీతో ఆదరించాలని అఖిల బారత గౌడ్ సంఘొ వర్కింగ్ ప్రెసిడెంట్ మాల్యాల రామచంద్రుగౌడ్ కోరారు. సోమవారం మండల కేంద్రమైన తాడిచెర్లలో గౌడ సంఘం నాయకులతో కలిసి ఇంటింటా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మంథని నియోజకవర్గంలో బడుగు,బలహీన వర్గాల అభివృద్ధి, విద్య వైద్యం బలోపేతం చేసిన ఘనత శ్రీధర్ బాబుదేన్నారు. పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు భూషనవేన రమేష్‌గౌడ్, గౌడ్ పోరాట కార్యదర్శి మాచిడీ రవితేజ గౌడ్, మండల గౌడ్ సంఘం అధ్యక్షుడు బొబ్బిలి రాజుగౌడ్, కోట రాజయ్య గౌడ్, భూషనవేన శ్రీనివాస్ గౌడ్, ఎల్లురి వెంకటేష్ గౌడ్, శ్రీరాములు రాములు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ విస్తృత ప్రచారాలు..



మహదేవ్‌పూర్ : మహాదేవపూర్ .మండలంలో కాంగ్రెస్ పార్టీ విస్తృత ప్రచారాలు సూరారం మహదేవపూర్, కాళేశ్వరం, అన్నారం, బొమ్మపూర్, వెనకపల్లి, రాపల్లికోట, అంబటిపల్లి గ్రామాల్లో 6 గ్యారంటీల గురించి వివరించారు. మహాదేవపూర్ మండలంలో ప్రజలకు తెలంగాణ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాల గురించి గడపగడపకు వెళ్లి వివరించారు. తెలంగాణ బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అన్నారు. ఇంటిం టికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ సభలో ప్రకటించిన పథకాల గ్యారెంటీ కార్డులను పంపిణీ చేశారు. మండల సీనియర్ నాయకులు యూత్ నాయకులు మహిళ నాయకులు పాల్గొన్నారు.

మైనారిటీ కాంగ్రెస్ విభాగం అధ్వర్యంలో

మైనారిటీ కాంగ్రెస్ విభాగం అధ్వర్యంలో మహదేవపూర్ లో జోరుగా ప్రచారం చేపట్టారు. పత్తర్ ఘట్టి, ఇస్లాంపుర వాడల్లో మహిళ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. శ్రీధర్ బాబును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. వార్డ్ మెంబర్ సలేహా బేగం, బూత్ అధ్యక్షులు ముస్తాక్ బేగ్, జమీల్, నదీం, తదితరులు పాల్గొన్నారు.

రేగొండ : రేగొండ మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య ఆధ్వర్యంలో గడపగడపకు తిరుగుతూ భూపాలపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావును మెజార్టీతో ఆదరించాలని అభ్యర్థించారు. సీనియర్ నాయకులు కట్టంగూరి మనోహర్‌రెడ్డి, కొలెపాక సాంబయ్య, మేకల బిక్షపతి, గండి తిరుపతి, శంకర్, సుధాకర్, సదానందం, నాయకులు అస్లాం మనోజ్, సుధాకర్, వేణు రహీం తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీలో చేరిన మడత పల్లి మాజీ సర్పంచ్

నవతెలంగాణ-రేగొండ

మండలంలోని మడతపల్లి గ్రామంలో బీఆర్ఎస్‌కు భారీ షాక్ తగిలింది. మడతపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సూర మహేందర్ సోమవారం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన వెంట బీఆర్ఎస్ మాజీ గ్రామ అధ్యక్షులు బొల్లారం తిరుపతి, ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు పైడిమల్ల సురేష్, నాయకులు పోషల రాజు గౌడ్, గట్టు స్వామి గౌడ్, కోయాడ ఓదేలు, కొయ్యడ ఐలయ్య, కోయడ రాజు, ఎలబోయిన పవన్ కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి భూపాలపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు సైనికుల కష్టపడి పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కుసుంబ నరహరి, జంగిలి దేవేందర్, సబ్బిడి సురేందర్ రెడ్డి, సుర శాంతి కుమార్, గొండే సురేష్, చక్రపు నరేష్, ఒరగంటి సాధయ్య, రసమల్ల దర్మెందర్, గొడిషల వెంకటేష్ తది తరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ మండల కార్యదర్శిగా మహేదందర్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శిగా చల్ల మహేందర్ నియామకమయ్యారు. ఏఐసీసీ కార్యదర్శి, మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, శ్రీను బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్ కుదురుపల్లి గ్రామానికి చెందిన చల్ల మహేందర్‌ను పార్టీ మండల కార్యదర్శిగాసోమవారం నియమించారు. పార్టీ గెలుపు కోసం, శ్రీధర్ బాబుని అత్యధిక మెజారిటీతో గెలిపించడమే లక్ష్యంగా కృషి చేయాలని అన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-మహదేవపూర్

మంథని ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు ఆదేశాల మేరకు మహాదేవపూర్ మండలంలోని మండలంలో రాపల్లికోట కాంగ్రెస్ ఎస్సి సెపెల్ అధ్యక్షుడు పుల్యాల అనిల్ బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పంచుక వెంకటస్వామి ఆధ్వర్యంలో సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ నాయకులు అప్పల ఐలయ్య, సదాశివ, తడకల లక్ష్మీ నరసయ్య ఉన్నారు.

ఉద్యమకారుల మద్దతు బీఆర్ఎస్‌కే...



నవతెలంగాణ-గోవిందరావుపేట

తెలంగాణ ఉద్యమకారుల మద్దతు బీఆర్ఎస్‌కే అని ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షుడు సురేష్ అన్నారు. సోమవారం ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు అజ్మీర సురేష్ ఆధ్వర్యంలో గోవిందరావుపేట మండలం ఉద్యమకారులు ప్రాజెక్ట్ నగర్ గ్రామంలో ఇంటింటికి వెళ్లి పార్టీ మేనిఫెస్టోను వివరించారు. ఈ సందర్భంగా అజ్మీర సురేష్ మాట్లాడుతూ ములుగు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిని బడే నాగజ్యోతిని ఆశీర్వదించాలని అన్నారు. ఎన్నికల అనంతరం 400వందలకే గ్యాస్ సిలిండర్,18 సంవత్సరాలు పైబడిన ప్రతి మహిళకు సౌభాగ్యాలక్ష్మి నెలకు 3వేల భతి,ముసలవ్వలకు ఆసరా 2వేల నుండి 5వేలకు పెంపు, వికలాంగులకు 4వేల నుండి 6వేలకు పెంపు, తదితర హామీలు నెరవేరుస్తారని అన్నారు. ములుగు జిల్లాలో జ్యోతక్కకు భారీ మెజార్టీ వచ్చేలా కృషి చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో లకావత్ చందులాల్ మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్, ఎం వెంకన్న ప్రధాన కార్యదర్శి దర్శనాల సంజీవ,ఎన్ మురళి,ఎం నరేందర్, జన్ను సుధాకర్,వి లక్ష్మణ్,డి పున్నం,కే రమేష్,నాగేశ్వరరావు,ఈ శివాజీ,గుండె శ్యామ్, కే అశోక్ జై రాజు ఉద్యమకారులు పెద్ద ఎత్తున పాలొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
మంగళవారం | నవంబర్ 21, 2023 | www.navatelangana.com

పెద్దమ్మ తల్లి గుడికి విరాళం అందజేసిన ఎర్రబెల్లి బ్రదర్స్

నవతెలంగాణ-మొగుళ్ళ పల్లి

మండలకేంద్రంలోని నూతనంగా నిర్మిస్తున్న ముదిరాజ్ ల ఆరాధ్యదైవం పెద్దమ్మతల్లి గుడి నిర్మాణానికి ఎర్రబెల్లి జనార్ధన్‌రావు జ్ఞాపకార్థం ఆయన సతీమణి ఎర్రబెల్లి భారతి, సోదరులు ఎర్రబెల్లి పున్నంచంద్రరావు, ఎర్రబెల్లి కోటేశ్వరరావు లు సోమవారం ముదిరాజ్ కులస్తులకు 1,00116 లక్ష



నూట పదహారు రూపాయల విరాళం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుఖ సంతోషాలతో ముదిరాజ్‌ఖ ఉండాలని కోరారు. అధ్యక్షులు రావిశెట్టి రమేష్ ఉపాధ్యక్షులు దేవనూరి సాంబయ్య ప్రధాన కార్యదర్శి చెక్కసాంబయ్య డైరెక్టర్లు నీరటి మహేందర్ దేవునూరి కుమార స్వామి బోళ్ళ సాంబమూర్తి, దేవునూరి నరేష్,వనం తిరుపతి, ఓదెలు, ఓదెలు, నరేష్ పాల్గొన్నారు.

కమలాపూర్ లో విషాదం..

చేపలవేటకు వెళ్లి గుండెపోటుతో ఒకరి మృతి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి మండలంలోని కమలాపూర్ గ్రామానికి సంబంధించిన పెద్ద మేని సాంబయ్య (46) ముదిరాజ్ అతను ఉపాధి కోసం చేపల వేటకు వెళ్లి అకస్మాత్తుగా గుండెపోటుతో చెరువులోనే మృతి చెందిన సంఘటన భూపాలపల్లి మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే కమలాపూర్ గ్రామానికి చెందిన పెద్దవేని శంకర్ గ్రామంలో ఉన్న దమ్మన్నకుంట చెరువులో చేపలు పట్టడం కోసం తన తోటి ఇద్దరు మిత్రులైన భాషవెని సమ్మయ్య, గన్నమేని రమేష్ ఈ ముగ్గురు కలిసి చేపలు పడుతుండగా అకస్మాత్తుగా సాంబయ్యకు గుండెపోటు రావడంతో వెంటనే ఆ ఇద్దరు వ్యక్తులు అతని దగ్గరికి వచ్చి మందలిస్తుండగా అకస్మాత్తుగా చెరువులో కుప్పకూలి మతి చెందాడు. వెంటనే చెరువు నుంచి బయటకు తీసి వారు ఆసుపత్రికి తరలించే లోపే అప్పటికే ప్రాణాలు కోల్పోయాడు. మతునికి భార్యతో పాటు అతనికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. సాంబయ్య అకాల మరణంతో కమలాపూర్ గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అమ్ముకున్నాయి. నిరుపేద కుటుంబానికి చెందిన సాంబయ్య కుటుంబాన్ని ఆర్థిక సహాయం చేసి అన్ని విధాల ఆదుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ- కాటారం



మండలం లోని జాదురాపేట గ్రామంలో సోమవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (గారే పల్లి) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని సీఈవో ఎడ్ల సతీష్ ప్రారం భించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి నష్టపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధరను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పోచయ్య, శ్రీకాంత్, గట్టయ్య, రవి, భాస్కర్, పిఎసిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...



ఉత్తమ ఫలితాలు సాధించాలి

డీసీఈబీ అసిస్టెంట్ సెక్రటరీ శనిగరపు భద్రయ్య

నవతెలంగాణ-చిట్యాల

రాష్ట్రవ్యాప్తంగా మార్చి ఏప్రిల్ లో జరిగే పదవ తరగతి పరీక్ష ఫలితాలలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రథమ శ్రేణిలో ఉండాలని జిల్లా ఉమ్మడి తరగతుల బోర్డు అసిస్టెంట్ సెక్రటరీ శనగరపు భద్రయ్య అన్నారు. సోమవారం కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ చిట్యాల, మోడల్ స్కూల్లో 10వ తరగతి ప్రత్యేక తరగతులను సందర్శించారు ప్రత్యేక తరగతుల నిర్వహణ కొనసాగించాలని అన్నారు. పదవ తరగతి విద్యారులు లక్ష్యం నిర్ధారించుకొని చేరడానికి ప్రణాళికలు తయారు చేసుకోవాలని. ఉపాధ్యాయులు ఎస్ఎ -1పరీక్ష ఫలితాలలో వచ్చిన విద్యార్థి స్థాయిని బట్టి ఏబిసి గ్రూపులుగా విభజించి సీ గ్రూపు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. తరచుగా హాజరుకాని విద్యార్థుల ఇండ్లను సందర్శించి 100శాతం హాజరు కోసం కృషి చేయాలని అన్నారు. ఉపాధ్యాయులు రాకుంటే పధానోపాధ్యాయులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుని ప్రత్యేక తరగతులు నిర్వహించాలని అన్నారు. డిసెంబర్ 2023 వరకు సెలబస్ పూర్తి చేయాలన్నారు. ప్రత్యేక తరగతుల నిర్వహణ సజావుగా జరిగేటట్లు ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఇందుకు ప్రత్యేక రిజిస్టర్లు నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులను కోరారు.

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం : దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమల్లోకి తీసుకురావడం జరుగుతుందని, కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమని జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మంథని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల శ్రీదర్ బాబు అన్నారు. అసెంబ్లీలో ఎన్నికల ప్రచారంలో భాగంగా మంథని నియోజకవర్గంలో కమాన్ పూర్‌లోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు పదేళ్లు పరిపాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వహయంలో నిత్యావసర సరుకుల ధరలు, ఎరువుల ధరలు పెంచి సామాన్య ప్రజలకు తీరని అన్యాయం చేశారని,ఎలాంటి ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగ యువతను మోసం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోకి రాగానే



(రాజపూర్) బండ్లవాగు దగ్గర బ్రిడ్జి ఏర్పాటు చేస్తానని, 174/71 భూములకు సర్వే చెప్పి సవరణ చేస్తామన్నారు. తెలంగాణ ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందించేది కాంగ్రెస్ పార్టీనేని, గ్యారెంటీ కార్డులతో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. కమాన్ పూర్ ఉమ్మడి మండలంలో జెన్టీయా కళాశాల, హర్టికల్చర్ కళాశాల, గుండారంలో జూనియర్ కళాశాల, సబ్ స్టేషన్‌లు, ఎల్లంపల్లి నుంచి గుండారం రిజర్వాయర్‌కు పైపులైన్ వేసి, ఇటూ గుండారం ఆయ కట్టుకు అటూ ముత్తారం మండలానికి 2 టీఎంసీ నీరు అందించడం జరిగిందన్నారు. ప్రజలను మభ్య పెడుతు పబ్బం గడుపుతున్న కేసీఆర్ ప్రభుత్వం మాయ మాటలు నమ్మి మళ్ళీ మోసపోవద్దన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ పార్టీనే అని రాష్ట్ర ఆడపడుచులు పడుతున్న బాధలను చూసి కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ఇంటింటికి చేరవేస్తామని తెలిపారు.

కర్ణాటక పథకాలపై తప్పుడు ప్రచారం తగదు

- కర్ణాటక ఎమ్మెల్సీ నాగరాజు యాదవ్

నవతెలంగాణ-కాటారం

కర్ణాటక రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై బిఆర్ఎస్ నాయకులు తెలంగాణలో తప్పుడు ప్రచారం చేస్తుండటం తగదని కర్ణాటక ఎమ్మెల్సీ నాగరాజు యాదవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు కేంద్ర ప్రభుత్వం ఆర్థికంగా సహకరించక పోయిన ఐదు గ్యారంటీలను అమలు చేస్తున్నామని తెలిపారు. కర్ణాటకలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు జరిపినందునే తెలంగాణలో కర్ణాటక ఫలితాలు పునరావతం అవుతాయని ధీమా వ్యక్తం చేశారు. మహిళలకు నిరుద్యోగులకు పెద్దపీట వేసి తమ చిత్తశుద్ధి చాటామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆరు పథకాలు అమలు చేసేలా ఒక సుదీర్ఘ ప్రణాళికను రూపొందించమన్నారు. సోనియా, రాహుల్, శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో ఇచ్చిన హామీలను నెరవేర్చి పారదర్శకత పాటిస్తామని అన్నారు. తెలంగాణ కర్ణాటక భౌగోళిక పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని ఆయన అన్నారు. కర్ణాటక మాదిరిగా అందుబాటులో ఉండే ముఖ్యమంత్రిని



గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. శ్రీధర్‌బాబు కర్ణాటక రాష్ట్రం ఎన్నికల ఇన్‌చార్జిగా బాధ్యతలు తీసుకున్న ప్రాంతంలో అత్యధిక కాంగ్రెస్ సీట్లు దక్కాయని గుర్తు చేశారు. కేసీఆర్ ప్రభుత్వం కాలేశ్వరం ప్రాజెక్టును ఒక ఏటీఎంగా వాడుకుందని అన్నారు. నాణ్యత ప్రమాణాలు లేకుండా కట్టడాలు నిర్మించి లక్షల కోట్లు అవినీతి పాల్పడ్డారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మహిళ అధ్యక్షురాలు ఎంపిటిసి జాడి మహేశ్వరి రమేష్, డీసీసీ ఉపాధ్యక్షులు గద్దె సమ్మిరెడ్డి, సర్పంచులు అంగజాల అశోక్ కుమార్, రఘురాం నాయక్, ఓబీసీ మండల అధ్యక్షులు కొట్టే ప్రభాకర్, కో ఆప్షన్ మెంబర్ అజీజ్, మొగిలి రాజ్ కుమార్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

మహిళల జీవితాల్లో వెలుగులు నింపింది కేసీఆర్

- ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి వెల్లడి

నవతెలంగాణ- ములుగు

రాష్ట్రంలోని మహిళల జీవితాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ వెలుగులు నింపారని ఎమ్మెల్సీ, ములుగు నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్స్‌లో సోమవారం నిర్వహించిన కుట్టు మిషను శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నెల రోజుల పాటు అందరూ కలిసికట్టుగా ఒకే దగ్గర ఉంటూ కుట్టు మిషను శిక్షణ తరగతులను పొందిన ప్రతీ ఒక్కరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆడపిల్ల కడుపులో పడ్డప్పటి నుంచి పెరిగి, పెద్దై, వివాహం చేసుకుని తాను తల్లీగా మారే వరకు అడుగడుగునా మహిళకు అండగా నిలుస్తున్న ప్రభుత్వం తెలంగాణ అని అన్నారు. మహిళల సంక్షేమం, సాధికారత, భద్రతకు పెద్ద పీట వేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ, మీ చేతుల్లోనే మీ స్వతహాగా సంపాదించుకొని మీ కాళ్ళ మీద నిలబడే విధంగా ఈ శిక్షణ తరగతులను నిర్వహించడం జరిగింది. ఇది ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం అంటున్నాం కానీ ఇది ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం



కాదు ఇది ఉపాధి కల్పించే కార్యక్రమం మీ బతుకులను బాగు పరిచే కార్యక్రమం మీ కుటుంబాల్లో వెలుగులు నింపే కార్యక్రమం అన్నారు. మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ప్రణాళిక రూపొందించామన్నారు. కాకతీయ టెక్స్ టైల్ పార్క్ లో ఇప్పటికే 10000 ఉద్యోగులు వచ్చాయని, రానున్న ఐదు సంవత్సరాల్లో కేటీఆర్ చొరవతో ఎన్నో కంపెనీలు రాబోతున్నాయన్నారు. లక్ష ఉద్యోగాల వరకు ఉపాధి పొందబోతున్నారని అన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలో ఉన్న ప్రతీ మహిళ 20 నుంచి 25 వేల రూపాయలు నెలకు సంపాదించే విధంగా ఆలోచన చేస్తున్నారని తెలియజేశారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ మండలానికి ఒకటి తీసుకురాబోతున్నామన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని అత్యధిక మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని కోరారు.



మంథని ప్రజలకే మా జీవితాలు అంకితం

- మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ

నవతెలంగాణ-మల్హర్‌రావు

మంథని నియోజకవర్గ ప్రజలకే మా జీవితాలు అంకితం చేశామని, ఈ మట్టిలో పుట్టిన బిడ్డగా ఈ ప్రాంత ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ గారు అన్నారు. ఎన్నికల ప్రచారంలో బాగంగా సోమవారం మంథని మున్సిపల్ పరిధిలోని ఆరో వార్డు రజక, మంగలివాడ, ఉస్మాన్‌పూర్, విశ్వబ్రాహ్మణవీధి, భగత్‌నగర్‌లలో వార్డు కౌన్సిలర్ గర్రెపల్లి సత్యం ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ మహిళలకు బొట్టు పెట్టి మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధూకర్ గారిని ఆశీర్వదించాలని కోరారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో అభివద్ధి జరిగిందన్నారు. అంతేకాకుండా అనేక సంక్షేమ పథకాలను ప్రతి గడపకు అందించామని గుర్తు చేశారు.

మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ శ్రీనివాస్‌కు సన్మానం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ఎడ్లపల్లి గ్రామ మత్స్యకారుల పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్‌గా ఇటీవల ఎన్నికైన జంగిడిపల్లికి చెందిన జంగిడి శ్రీనివాస్ ముదిరాజ్‌ను సోమవారం ఎడ్లపల్లి గ్రామ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జంగిడి శ్రీనివాస్ మాట్లాడారు సంఘము పటిష్ఠతకు, అభివద్ధికి, మత్స్యకారులకు ప్రభుత్వం ద్వారా మంజూరయ్యే పథకాలను అందేలా కషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జనరల్ సెక్రెటరీ అక్కిన వేణి అశోక్, డైరెక్టర్లు పేరయ్య,గడ్డం శంకరయ్య, సుంకరి సురేష్, ముదిరాజ్ కుల పెద్దలు దెబ్బట నగేష్, అక్కినేని మాంతయ్య, చనివేని లక్ష్మయ్య,సమ్మయ్య, మహేందర్, శివ సారయ్య పాల్గొన్నారు.



నవతెలంగాణ
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
9
మంగళవారం | నవంబర్ 21, 2023 | www.navatelangana.com



ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబును అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

కాళేశ్వరంలో దేవాలయంలో కర్ణాటక ఎమ్మెల్సీ నాగరాజుయాదవ్ ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మంథని ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీధర్‌బాబు లాంటి మంచి నాయకున్ని ఆదరించాలని కర్ణాటక బెంగుళూర్ ఎమ్మెల్సీ నాగరాజు యాదవ్ మంథని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం మహదేవ్‌పూర్ మండలం కాళేశ్వరం దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకులతో ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కర్ణాటక లో ఐదు గ్యారెంటీ కార్డులను అమలుపరుస్తున్నామని, కర్ణాటక లో అమలుఅవుతున్న ప్రభుత్వం పథకాల అమలు తీరును తెలుసుకోవాలంటే కర్ణాటక కి ఆహ్వానిస్తున్నా వచ్చి చూడండని, చిల్లర రాజకీయాలు చేయవద్దన్నారు. అవినీతి ప్రభుత్వానికి స్వస్తి పలికి ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకోండన్నారు. కర్ణాటక లో శ్రీధర్‌బాబు ప్రభుత్వ ఏర్పాటులో కీలక పాత్ర పోషించారన్నారు. కర్ణాటక రాష్ట్రానికి ఇన్‌ఛార్జిగా ప్రజలకు దగ్గరైనా నాయకుడు శ్రీధర్ బాబు అన్నారు. ప్రభుత్వం ఏర్పాటులో కీలక పాత్ర వహించిన సేవకుడు, పేద ప్రజలకు అవసరమైన నాయకుడు, అందుకే తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక మెజారిటీతో శ్రీధర్‌బాబును ఆదరించాలని కోరారు. అనంతరం మొదటి సారి కాళేశ్వరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి వచ్చిన ఎమ్మెల్సీ నాగరాజు యాదవ్‌ను దళిత కాంగ్రెస్ మండల అధ్యక్షులు లేతకారి రాజబాబు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండెల సత్యమ్మ, అశోక్ సత్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, మధు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా నారాయణరెడ్డి విస్తృత ప్రచారం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మంథని నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఎస్‌పీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్ల నారాయణ రెడ్డి మహాదేవపూర్ మండలంలోని అంబటిపల్లి నుండి కాలేశ్వరం, పలుగుల, అన్ని గ్రామాలలో సోమవారం బీఎస్పీ పార్టీ అభ్యర్థి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట బీఎస్పి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

మంథనిలో బీఎస్పీ జెండా ఎగుర వేద్దాం

నవతెలంగాణ-కాటారం



మంథని నియోజకవర్గంలో బీఎస్పీ జెండా ఎగరవేద్దామని బీఎస్పీ మండల అధ్యక్షులు బొడ్డు రాజబాబు అన్నారు. సోమవారం మండలంలోని ధర్మసాగర్, బోడపల్లి, ఆదివారంపేట, పరికిపల్లి గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బహుజన సమాజ్ వాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్ల నారాయణరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బహుజన సమాజ్ వాజ్ పార్టీ మ్యానిఫెస్టోలో ఉన్న అంశాలను ప్రతి ఒక్కరికి వివరించారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎండి మౌలానా, బీరెల్లి మహేష్, రాజ్, కిరణ్, వేణు, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు

బీసీ నాయకుడు పుట్ట మధు నే ఎమ్మెల్యే గా గెలిపించాలి



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో మహదేవపూర్ బీసీ సంఘాల నాయకులు సమావేశమై బ్రాహ్మణ ఆధిపత్య దోపిడీ కులాలు బీసీలకు రాజ్యాధికారం దక్కకుండా చూస్తున్నాయని, మంథని నియోజకవర్గంలోని 85శాతం పైగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు అందరూ ఒకటై ఓటు హక్కునే ఆయుధంగా మలిచి బీసీ బిడ్డ పుట్ట మధు నే ఎమ్మెల్యేగా గెలిపించాలని బహుజన సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసు కెయాదవ్ అన్నారు. బీసీ రాజ్యాధికారం కోసం ఐక్యతతో రాజకీయ శక్తిగా అవతరించాలని, పుట్ట మధు గెలుపుతో ప్రభంజనం సృష్టించాలన్నారు. మంథని చరిత్రలో ఎక్కువ కాలం బ్రాహ్మణులే పాలించాలని, బ్రాహ్మణుడు, రెడ్లు మాత్రమే పాలించాలని, బీసీ నాయకులు పుట్ట మధు కు వ్యతిరేకంగా శక్తులు ఒకటైతున్నాయన్నారు.మంథని నియోజకవర్గంలో బీసీలు పాలించింది కేవలం నాలుగు సంవత్సరాలేనని, బహుజనుల జీవితాల్లో వెలుగులు నిండాలంటే పుట్ట మధు నే ఎమ్మెల్యే చేయాలన్నారు. అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు కు బీసి సంఘాలు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నాయని, పూలే, అంబేద్కర్ మార్గంలో నడిచిన నాయకుడు పుట్ట మధు అని, ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసే నాయకుడు పుట్ట మధు నాయకత్వమే బీసీలకు రక్ష అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు నల్లబెల్లి శంకర్ అన్నారు. పుట్ట మధన్న కారు గుర్తుకు ఓటు వేసి మంథనిలో అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ శ్రీపతిబాపు, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు అలీం ఖాన్, బీసీ నియోజకవర్గ నాయకులు, కాళేశ్వరం దేవస్థానం మాజీ చైర్మెన్ పోత వెంకటస్వామి, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు లింగాల రామయ్య, బీఆర్ఎస్ మహిళా విభాగం మంథని నియోజకవర్గ ఇంచార్జి కేదారి గీత, బీసీ సీనియర్ మండల నాయకులు ఆన్కారి ప్రకాష్, ప్రభాకర్, తడకల రమేశ్, చాగర్ల రాజు, కడార్ల రాజబాపు, తిప్పిరి రవీందర్, చిలుక రమేశ్, చకినారపు చందు, దుర్గం పొచం, విక్రమ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధుకు మద్దతుగా మైనార్టీల ప్రచారం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మహాదేవపూర్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు కు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ విభాగం మండల అధ్యక్షులు సాజీద్ అలీ ఆధ్వర్యంలో సోమవారం మైనార్టీ ముస్లిం నాయకులు కేసీఆర్ మ్యానిఫెస్టో ప్రచారం నిర్వహించారు..బ్యాలెట్ పై నాలుగో నంబర్ పుట్ట మధు కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. మైనార్టీ ముస్లింలు అందరూ ఆలోచించి ఓటు వేయాల్సిన అవసరం ఉందని, ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన లేని వాళ్లు కూడా ప్రజలను మోసం చేయడానికి ఓట్ల కోసం వస్తున్నారని, అసమర్థ నాయకులను నమ్మద్దని, ఎమ్మెల్యే గా గెలిచి ప్రజలను ఏనాడూ పట్టించుకోని నాయకునికి మీ ఓటు తో సమాధానం చెప్పాలన్నారు..ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీపతిబాపు, మైనార్టీ నాయకులు అక్బర్ ఖాన్, అన్వర్ ఖాన్, జాఫర్ ఖాన్, ఇస్తాక్, సలీం, ఖమర్, జుబేర్, ఆదిల్, కౌబిన్‌తో పాటు సీనియర్ నాయకులు ఆన్కారి ప్రభాకర్, కలికోట దేవేందర్, జాడి గట్టయ్య,పెండ్యాల నరసింహ స్వామి, దుర్గం పోచయ్య, లింగాల ప్రభు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలపై విస్తృత ప్రచారం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో పరిధిలో ఎంపీటీసీ చల్లా రమా, సహకార బ్యాంకు చైర్మన్ తిరుపతి రెడ్డిల ఆధ్వర్యంలో సోమవారం రాత్రి 6 గ్యారంటీలను వివరిస్తూ గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. మహాదేవపూర్ మండలం ఇస్లాంపూర వాడలో ప్రజలకు తెలంగాణ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాల గురించి నాయకులు గడపగడపకు తిరుగుతూ ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మైనార్టీ సోదరిమణులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల ఇండ్ల స్థలాలను విస్మరించిన సీఎం కేసీఆర్: బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య జంపన్న



నవతెలంగాణ-ములుగు

జర్నలిస్టుల ఇండ్ల స్థలాలను ముఖ్యమంత్రి కేసీఆర్ విస్మరించారని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య జంపన్న అన్నారు. వెంకటాపూర్ మండలం పాలంపేటలో గుడిసెలు వేసుకుని నిరసన తెలుపుతున్న జర్నలిస్టులకు సోమవారం జంపన్న మద్దతు తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఉన్న జర్నలిస్టులంతా మంత్రి కేటీఆర్‌కు అనేకసార్లు విన్నవించుకున్నారని, జిల్లా లో పర్యటించిన క్రమంలో రెండు సార్లు వినతి పత్రం ఇచ్చారని, వినతి పత్రం ఇచ్చిన ప్రతిసారి నెరవేరుస్తామని చెప్పి ఇప్పటివరకు నెరవేర్చ లేదన్నారు. జిల్లా పాలంపేటలో 14వ సర్వే నంబర్ లో 2 ఎకరాలు ఉన్నటువంటి ప్రభుత్వ భూమిని జర్నలిస్టులకు కేటాయించి పట్టాలివ్వాల్సిందేనని జంపన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బహుజన రాజ్యంలో జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు కేటాయించి పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షులు శనిగరపు నరేష్ కుమార్, జిల్లా ఇంచార్జీలు విరబోయిన రాజేందర్ ముదిరాజ్,(రిటైర్డ్ ఆర్మీ) పసులాది ముకేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కడపాక రాజశేఖర్ వర్మ, నాయకులు పాల్గొన్నారు.

రేగొండ ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం

ఆర్డీవోకు అవిశ్వాస పత్రాన్ని సమర్పించిన ఎంపీటీసీలు

నవతెలంగాణ-రేగొండ



రేగొండ మండల పరిషత్ అధ్యక్షుడిపై ఎంపీటీసీలు అవిశ్వాస తీర్మానం పెట్టారు. సోమవారం ఆర్డీవో కార్యాలయంలో అవిశ్వాస తీర్మానం కొరకు అవిశ్వాస పత్రాన్ని ఆర్డీవో రమాదేవికి ఎంపీటీసీలు అందజేశారు. బీఆర్ఎస్ పార్టీకి చెందినటువంటి ఎంపీపీ పున్నం లక్ష్మిరవి ఇటీవల కాలంలో పార్టీ మారడంతో అవిశ్వాస తీర్మానం పెట్టినట్లు ఎంపీటీసీలు తెలిపారు. ఉమ్మడి రేగొండ మండలంలో 17 ఎంపీటీసీ స్థానాలకుగాను ఎంపీపీతో సహ తిరుమలగిరి ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీలో చేరారు. మిగతా 15 మందిలో ఇప్పటికే మడతపల్లి ఎంపీటీసీ బిఆర్ఎస్ పార్టీలో అసంతృప్తిగా కొనసాగుతున్నారు. కనిపర్తి ఎంపీటీసీ సభ్యులు ఇటీవల కాలంలో అమెరికాకు వెళ్లిపోయారు. కాగా మిగతా 13 మంది ఎంపీటీసీలలో 12 మంది ఎంపీటీసీలు అవిశ్వాస తీర్మానంపై సంతకం చేసి ఆర్డీవో రమాదేవికి అందజేసినట్లు ఎంపీటీసీలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో ఎంపీపీగా గెలుపొందిన పున్నం లక్ష్మీరవి కాంగ్రెస్ పార్టీలో చేరడంపై ఎంపీటీసీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పార్టీకి మోసం చేయడం, ఎంపీటీసీలకు పంచాల్సిన నిధులను ఎంపీపీ ఒక్కరే వినియోగించడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ అవిశ్వాస తీర్మా నం పెట్టినట్లు ఎంపీటీసీ సభ్యుడు అయిలి శ్రీధర్ పేర్కొన్నారు. ఆర్డీవో రమాదేవికి అవిశ్వాస తీర్మానం ఇచ్చిన ఎంపీటీసీలు ఐలి శ్రీధర్ గౌడ్, కేసిరెడ్డి ప్రతాపరెడ్డి, శనగరపు వెంకన్న, జూపాక రమేష్, గండు కుమారస్వామి, ఎండి హమీద్‌లు ఉన్నారు. ఇదిలా ఉండగా అవిశ్వాస తీర్మానం పెడితే ఎంపీపీ పున్నం లక్ష్మీ రవి పదవీకి రాజీనామా చేయనున్నట్లు విశ్వాసనీయ సమాచారం.

సీతక్కను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి: తుడుందెబ్బ



మండలంలో విస్తృత ప్రచారం

నవతెలంగాణ-తాడ్వాయి

కాంగ్రెస్ పార్టీ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్కను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, తుడుందెబ్బ జిల్లా నాయకులు కోరగట్ల లక్ష్మణరావు, కుంజ నారాయణ, పాయం కోటేశ్వరరావు, పోదెం నాగేశ్వరరావులు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి ధనసరి అనసూయ అలియాస్ సీతక్కకు మద్దతుగా గత రెండు రోజుల నుండి మండలంలోని బీరెల్లి, రంగాపురం, కాటాపుర్, గంగారం, బంజర, లింగాల, బంధాల, బొల్లెపల్లి తదితర గ్రామాలలో సీతక్కకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కష్టం వచ్చినా, కరోనా వచ్చినా, కన్నీళ్లు వచ్చినా మనందరికీ అండగా ఉన్నది సీతక్కే అని, ఓట్లు రాగానే వచ్చి మాయమాటలు చెప్పి ఓట్లు దండుకోవాలని చూస్తున్న బీఆర్ఎస్ నాయకులను నమ్మి మరోమారు మోసపోవద్దని తెలిపారు. గడిచిన 10 ఏళ్ల కాలంలో ఎవరికి న్యాయం జరగలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీ కార్డులు అమలు చేస్తారని పేర్కొన్నారు. నియంతపాలను అంతమొందించి పేదల పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. ఈకార్యక్రమంలో తుడుం దెబ్బ నాయకులు అన్నెబోయిన సమ్మయ్య, ఈక నరసయ్య, ఎట్టి సారయ్య, నారాయణ, ఆదివాసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో వడ్డెరలను ఆదుకున్న పార్టీకే తమ సంపూర్ణ మద్దతు

వడ్డెర సంఘం రాష్ట్ర జేపీసీ కన్వీనర్ తుర్కు వీరబాబు

నవతెలంగాణ-తాడ్వాయి



వడ్డెరలను ఆదుకున్న పార్టీకే తమ మద్దతు ప్రకటిస్తామని తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర జేపీసీ తుర్క వీరబాబు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కాటాపూర్‌లో వడ్డెర సంఘం నాయకులు చల్ల రమేష్, ఓర్సు రామారావుల అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 30 లక్షల మంది వడ్డెరలు ఉన్నారని, ఓట్ల వరకే ఉపయోగించుకొని వదిలేసి అనాథలను చేస్తున్నారని మండిపడ్డారు. ఎటువంటి ప్రభుత్వ పథకాలకు నోచుకోని కులం అంటే అది వడ్డెర కులమన్నారు. డీఎన్టీలో ఉన్న వడ్డెరలను బీసీలో చేర్చారని, దీన్ని సవరించి ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఏరాజకీయ పార్టీ అయితే మాకు మద్దతిస్తుందో ఆపార్టీకే మాసంపూర్ణ మద్దతు ఇస్తామన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆలకుంట రమేష్, మండల అధ్యక్షులు గండికోట నారాయణ, మండల ఉపాధ్యక్షులు ఓర్సు రామారావు, చల్లా రమేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు బత్తుల ఏడుకొండలు, కులపెద్దలు ఓర్సు ఎల్లయ్య, తురక సత్యం, చల్ల నరసయ్య ఉపతల వెంకన్న, తురక వీరన్న, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నేటి మైనార్టీల ఆత్మీయ సమ్మేళనానికి హోంమంత్రి మహమూద్ అలీ రాక



నవతెలంగాణ-రేగొండ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నేడు నిర్వహించే మైనార్టీ ఆత్మీయ సమ్మేళనానికి హోం మంత్రి మొహమ్మద్ అలీ రానున్నారని జెడ్పి కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రహీం తెలిపారు. సోమవారం మండలంలోని పలుగ్రామాలలో జడ్పీ కో-ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రహీం, యాకూబులు పర్యటించి మైనార్టీలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా రహీం మైనార్టీ సోదరులతో మాట్లాడారు. మైనార్టీల సంక్షేమానికి, అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈపదేళ్ల కాలంలో మైనార్టీల సంక్షేమానికి అనేక పథకాలు చేపట్టి బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి చేసిందని గుర్తు చేశారు. షాది ముబారక్ వంటి ప్రత్యేక పథకాలను మైనార్టీల కోసం అమలు చేసిందన్నారు. మరొకసారి బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకోవాల్సిన బాధ్యత మైనార్టీలపై ఉందని తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలో జరిగే మైనార్టీ ఆత్మీయ సమ్మేళనానికి మైనార్టీ సోదరులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈఆత్మీయ సమ్మేళనానికి హోంమంత్రి మొహమ్మద్ అలీ, భూపాలపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి హాజరై ప్రసంగించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మైనార్టీ సోదరులు కరీం సాజిల్, అమీద్, రజియా, అజ్మత్ ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

ఎస్‌టీయూ ములుగు జిల్లా కమిటీ ఎన్నిక

ఎస్‌టీయూ జిల్లా అధ్యక్షుడిగా శిరుప సతీష్‌కుమార్

నవతెలంగాణ-ములుగు



ఎస్‌టీయూ ములుగు జిల్లా అధ్యక్షులుగా ములుగు జెడ్పిఎస్ఎస్ బాయ్స్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు శిర్ప సతీష్ కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్‌టీయూ భవన్‌లో సోమవారం జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో నూతనంగా ములుగు జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి పర్వత రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాడే సంఘం ఎస్‌టీయూ అని ఎలాంటి స్వార్థ ప్రయోజనాలకు పోకుండా కేవలం ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యల కోసం పోరాడే సంఘం అని అన్నారు. అదేవిధంగా రాష్ట్రం లోని ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకమిటీలో జిల్లా అధ్యక్షుడిగా శిరుప సతీష్‌కుమార్, అసోసియేట్ అధ్యక్షులుగా రెడ్డి రాంబాబు, బానోత్ విజయ్, జిల్లా ఆర్థిక కార్యదర్శిగా ఇనుగాల సూర్యనారాయణ, ఉపాధ్యక్షులుగా బండారి జగదీష్, మూడ్ కసన్‌సింగ్, మహిళా ఉపాధ్యక్షురాలిగా హేమలత, అదనపు కార్యదర్శులుగా ఉట్నూరి రాంబాబు, లాలయ్యలు కార్యదర్శులుగా శేషాచలం, బంగారు నాయుడు, చెవుల మహేష్, గుగులోతుదేవి, బానోత్ లలిత సుజాత, స్రవంత్, జిల్లా కార్యవర్గ సభ్యులుగా జయశ్రీ, లవనిక రాష్ట్ర కౌన్సిలర్‌గా సోలం క్రిష్ణయ్యలను ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. ఇట్టి ఎన్నికలకు పరిశీలకులుగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, ఎన్నికల అధికారిగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ప్రవీణ్‌లు వ్యవహరించారు. ఈకార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దాసరి రామ్మూర్తి, గజవెల్లి విష్ణు, కందిక రాజు, జన్ను శ్యామ్సన్, సల్లూరి రమేష్ బాబు, మంచర్లటవి వీరభద్రం, వాంకుడొత్ రాంబాబు, రమణయ్య, సుమలత, నాగేశ్వర్ రావు, రమేష్‌లు తదితరులు పాల్గొన్నారు

పోలీంగ్ కేంద్రాలను పరిశీలించిన జనరల్ అబ్జర్వర్

నవతెలంగాణ-పలిమెల

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం లోని పోలింగ్ కేంద్రాలను జనరల్ అబ్జర్వర్ ఐఏఎస్ శ్రీధర్ పరిశీలించారు. సోమవారం మండలానికి వచ్చిన ఆయన పంకెన, పలిమెల సర్వేపేట, దమ్మూరు నీలంపల్లి ముకునూర్, పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేశారు. ఎన్నికల సమయం దగ్గర పడుతున్నందున పనులన్ని పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో చల్లా ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

ఎమ్మార్పీఎస్ మండల నాయకుల తొలగింపు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మహాదేవ్‌పూర్ మండల ఎమ్మార్పీఎస్ నాయకులను తొలగించడం జరిగిందని జిల్లా అధ్యక్షుడు బట్టు విజయ్ మాదిగ సోమవారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ పేరు చెప్పుకొని సంఘానికి విరుద్ధంగా పలు పార్టీలకు పనిచేస్తున్న కొయ్యల సత్యం మాదిగ, జిల్లెల్ల నాగరాజు మాదిగలను ఎమ్మార్పీఎస్ కు ఎలాంటి సంబంధం లేదని అన్నారు. పలుమార్లు వారి ప్రవర్తనను సరి చేసుకోమని చెప్పినప్పటికీ పెడచెవిన పెట్టి కొన్ని రాజకీయ పార్టీలకు తొత్తులుగా వ్యవహరిసించారన్నారు. మందకృష్ణ మాదిగ ఆశయాలకు విరుద్ధంగా పనిచేయడం సబబుకాదని హెచ్చరించినప్పటికీ తీరును మార్చుకోలేదని అన్నారు. సంఘానికి విరుద్ధంగా పనులు చేస్తూ, జిల్లా నాయకుల మాటలను కుడా పెడచెవిన పెట్టడంపై వారిని సంఘం నుండి తొలగించడం జరిగిందని అన్నారు. ఎమ్మార్పీఎస్ సంఘానికి విరుద్ధంగా ఎవరైనా పనులు చేస్తే సహించేది లేదని, వారికి కూడా ఇలాంటి పరిస్థితులే ఎదురవుతాయని ఆయన హెచ్చరించారు.



ఓట్ల కోసం గిరిజనేతరులను మోసం చేస్తున్న రాజకీయ పార్టీలు: ఆదివాసి సంఘాల ఐక్య వేదిక

నవతెలంగాణ-తాడ్వాయి

ఓట్ల కోసం గిరిజనేతరులను రాజకీయ పార్టీలు మోసం చేస్తున్నాయని ఆదివాసి సంఘాల ఐక్యవేదిక విజ్ఞప్తి చేసింది. సోమవారం మండల కేంద్రంలోని ఫారెస్ట్ హట్స్ లో ఆదివాసి సంఘాల ఐక్య వేదిక సమావేశం నిర్వహించారు.

ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆదిలాబాద్ నుండి భద్రాచలం వరకు ఉన్న ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనేతరుల ఓట్ల కోసం రాజకీయ పార్టీలు వారిని మభ్య పెట్టి మోసం చేస్తున్నారని దీనిని గిరిజనేతరులు గ్రహించాలని ఆదివాసి సంఘాల ఐక్య వేదిక నాయకులు విజ్ఞప్తి చేశారు. ఆదివాసి గూడెలలో గిరిజన, గిరిజనేతరులు కలిసి జీవనం సాగిస్తున్నారని, కలిసి ఉండే మనుషుల మధ్య రాజకీయ పార్టీలు చిచ్చు పెట్టి ఓట్లను విభజించి పబ్బం గడుపుతున్నాయని మండిపడ్డారు. ఏజెన్సీలో ఆదివాసి జనాభా కంటే వారి భూములు తక్కువని, గిరిజనేతరుల జనాభా కంటే వారి భూములు ఎక్కువని, ఏజెన్సీలో ఉన్న భూముల్లో 80 శాతం గిరిజనేతరుల చేతుల్లోనే ఉన్నాయని, వారి భూములు ఆస్తులు పెంచుకుంటూ, భూములు లాక్కుంటారని ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు . పచ్చని ఆదివాసి గూడాలలో రాజకీయాల పేరుతో చిచ్చు రేపుతున్నారని దీనిని గిరిజనేతరులు గ్రహించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆదివాసి సంఘాల ఐక్య వేదిక కన్వీనర్‌లు కొప్పుల రవి, మడి సాయిబాబా, సిద్దబోయిన సర్వేశ్, పునెం రాములు సమన్వయ కర్త కబ్బాక శ్రావణ్‌కుమార్, తుడుందెబ్బ జిల్లా నాయకులు కోరగట్ల లక్ష్మణ్ రావు, కుంజ నారాయణ, కొర్నిబెల్లి గణేష్, ఆదివాసి సీనియర్ నాయకులు ఈసం యాదయ్య, పొదెం నాగేశ్వర్ రావు, పాయం కోటేశ్వరావు, ఎట్టి సారయ్య చర్ప లక్ష్మి నారాయణ, గుండ్ల పాపారావు, అన్నెబోయిన సమ్మయ్య, కొర్నిబెల్లి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

అధైర్య పడవద్దు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది : ఎంపీపీ

నవతెలంగాణ-మల్హర్‌రావు



అధైర్య పడవద్దు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని మండల ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో చైర్మన్, మంథని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు మండలంలోని పెద్దతూండ్ల గ్రామానికి చెందిన అల్లాడి కాంతమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా సోమవారం బాధిత కుటుంబాన్ని సింగిల్ విండో డైరెక్టర్ ఇప్ప మొండయ్యతో కలిసి ఎంపీపీ పరామర్శించి ఆర్థికంగా బియ్యం, నిత్యావసర సరుకులు అందజేసి చేయుతనిచ్చారు. అధైర్యపడవద్దని కాంగ్రెస్ పార్టీ అన్నివిధాలా అండగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ రాజు నాయక్, మాజీ సర్పంచ్ చంద్రునాయక్, మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోట గుళ్లకు కార్తిక శోభ.. భక్తులతో కిక్కిరిసిన దేవస్థానం..



నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లకు కార్తీక శోభ సంతరించుకుంది. కార్తీక మాసంలో మొదటి సోమవారం కావడంతో ఆలయానికి భక్తులు పోటెత్తారు ఉదయం గణపతి పూజతో అర్చకులు నరేష్ కార్యక్రమాలను ప్రారంభించగా అనంతరం పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి రుద్రాభిషేకం పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని మహిళలు దీప దానాలు చేయడంతో పాటు నందీశ్వరుడు, తులసి, మేడీ, రావి ఉసిరి, మారేడు, నాగదేవుని పుట్ట వద్ద దీపాలను వెలిగించారు. అనంతరం అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలను ఆశీర్వచనాలు అందజేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తుల రద్దీ కొనసాగింది.

బీజేపీ అభ్యర్థి కీర్తి రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలి



నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి నియోజకవర్గంలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న చందుపట్ల కీర్తి రెడ్డి ని మాదిగలంతా అధిక మెజారిటీతో గెలిపించాలని మహాజన సోషలిస్ట్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల చంద్రమౌళి పిలుపునిచ్చారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని భూపాలపల్లి లో మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బట్టు విజయ్ మాదిగ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఎస్‌పీ జిల్లా సీనియర్ నాయకులు అంబాల చంద్రమౌళి మాదిగ, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధికారప్రతినిధి బొచ్చు తిరుపతి మాదిగలు హాజరై మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు అన్ని కూడా బిజెపి పార్టీకి మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు, రాష్ట్ర ప్రధాని నరేంద్ర మోడీ వర్గీకరణ చేస్తానని హామీ ఇచ్చారని, 30 ఏళ్ల మాదిగల ఆకాంక్ష నేరవేరే సమయం వచ్చిందని కాబట్టి ప్రతి మాదిగ, ఉపకులాలు బిజెపి పార్టీకి మద్దతు తెలపడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగానే భూపాలపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి ని అధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి బొల్లి బాబు, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రమేష్ , భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గాజుల భిక్షపతి మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేందర్ మాదిగ, నియోజకవర్గ ఇన్‌ఛార్జి అంతడుపుల సురేష్ మాదిగ, టౌన్ కన్వీనర్ దోర్నాల భారత్ , యువసేన జిల్లా నాయకులూ మంద తిరుపతి, పవన్, నాయకులూ ఎర్ర భద్రన్న, నాయకులూ రేణుకుంట్ల రాజకుమార్, భద్రన్న తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట సమగ్రాభివృద్ధి అరూరితోనే సాధ్యం



నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట సమగ్రాభివద్ధి కేవలం ఆరూరి తోనే సాధ్యం అవుతుందని పర్వతగిరి సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్‌రావు, మాజీ జెడ్పీటీసీ మెడిశెట్టి రాములు అన్నారు. ఎన్నిక ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలో సోమవారం వారు ప్రతీ గడప గడపకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ మూడోసారి గెలుపు కోసం లక్ష మెజార్టీయే లక్ష్యంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాడుగుల రాజు, ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, మండల పార్టీ అధ్యక్షులు రంగు కుమార్, గ్రామ అధ్యక్షుడు మెరుగు వెంకన్న, రంగు కుమార్, బూత్ కన్వీనర్లు, 100 ఓట్లు ఇంచార్జీ లు, నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దికి రెడ్లవాడ ముదిరాజ్ ల మద్దతు



నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలం రెడ్లవాడలో ముదిరాజ్ సంఘం నాయకులు ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. సంఘం మండల అధ్యక్షులు తోట సాంబయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో సాగిన కార్యక్రమంలో రెడ్లవాడ ముదిరాజ్ మత్స్యశాఖ అధ్యక్షుడు సహదేవ్‌తో కలిసి ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిలి ముదిరాజ్, ముదిరాజ్ సంఘం నాయకులు, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుంటుక సోమయ్య ముదిరాజ్ లు పెద్ది సుదర్శన్ రెడ్డికి మద్దతు తెలుపుతూ గ్రామంలో ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే ముదిరాజ్‌లకు చేసిన అభివద్ధిని వివరిస్తూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ నెక్కొండ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు తోట సాంబయ్య ముదిరాజ్, మండల సీనియర్ నాయకులు బల్ల వెంకన్న ముదిరాజ్, మండల ప్రధాన కార్యదర్శి సింగారపు భాస్కర్, డ్యాగల శ్రీనివాస్, సంఘ నాయకులు పాల్గొన్నారు.

ఓటర్ స్లిప్పుల పంపిణీని పరిశీలించిన తహశీల్దార్



నవతెలంగాణ-సంగెం

శాసనసభ సాధారణ ఎన్నికలను పురస్కరించుకొని ఎన్నికల కమిషనర్ జారీ చేసిన ఓటర్ స్లిప్పుల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం తహశీల్దార్ జి.రాజ్‌కుమార్ పరిశీలించారు. మండలంలోని చింతలపల్లి, పల్లార్‌గూడ, ఎల్గుర్‌రంగంపేట, తిమ్మాపురం గ్రామాల్లో జరుగుతున్న ఎన్నికల ఓటర్ స్లిప్పుల పంపిణీని పరిశీలించారు. గ్రామాల్లోని ప్రతి ఓటర్ కు ఎన్నికల కమిషనర్ ద్వారా జారీ చేయబడిన పోలింగ్ స్లిప్పులను అందజేయాలని ఆయన బీఎల్ఓలకు సూచించారు. అలాగే ఓటరు స్లిప్పులు ఇచ్చిన ఓటర్‌తో ఓటర్ లిస్టులో తప్పని సరిగా సంతకం తీసుకోవాలన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసే సరికి పంచాయితీ కార్యదర్శులు, బిఎల్ఓలు స్థానికంగా ఉంటూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు పాటిస్తూ అప్రమత్తతో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ కె.కల్పన, గిర్ధవార్ శారద పాల్గొన్నారు.

కారు గుర్తుకు ఓటేస్తామని ప్రతిజ్ఞ



నవతెలంగాణ-సంగెం

మండలంలోని గవిచర్లలో మార్కండేయ పద్మశాలీ సంఘం సభ్యులు అధ్యక్షుడు అనుమాండ్ల రమేష్ ఆధ్వర్యంలో 30న శాసనసభ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేస్తామని మూకుమ్మడిగా ప్రతిజ్ఞ చేశారు. జడ్పీటిసి గూడ సుదర్శన్ రెడ్డి సమక్షంలో సంఘంలోని 150 కుటుంబాల సభ్యులు అందరూ బిఆర్ఎస్ పార్టీకే మద్దతు తెలిపి, ధర్మారెడ్డికే ఓటు వేస్తామని ఏకగ్రీవంగా తీర్మానం చేసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమా శ్రీనివాస్, ఉప సర్పంచ్ యాకయ్య,గ్రామ పార్టీ అధ్యక్షులు పత్తిపాక రమేష్, పద్మశాలి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

మూడోసారి రానున్నది కేసీఆర్ ప్రభుత్వమే

నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్రం లో మూడోసారి ముచ్చటగా కేసీఆర్ ప్రభుత్వమే రానున్నదని, వర్ధన్నపేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపు తథ్యమని మండలంలోని ఏబి తండా గ్రామ పంచాయతీ పరిధిలోనీ భూక్య హక్య తండాలో నాయకులు జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భూక్య రవి, గోరుగుట్ట తండా సర్పంచ్ బానోత్ వెంకన్న నాయక్, పర్వతగిరి మండల ఎస్టీసెల్ ప్రధాన కార్యదర్శి బానోత్ రమేష్ నాయక్, ఏబీతండా సర్పంచ్ ప్రమీల గోపినాయక్ గ్రామపార్టీ అధ్యక్షులు భూక్య వీరన్ననాయక్, గుగులోత్ తండా ఉపసర్పంచ్ అన్నమయ్య, మూడేత్తుల తండా ఉప సర్పంచ్ దేవీలాల్, ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.అలాగే మండలంలోని కల్లెడలో యాదవ సంఘం సొసైటీ ఆధ్వర్యంలో ఆ సంఘం జిల్లా నాయకులు చీమల బిక్షపతి ఆధ్వర్యంలో రమేష్ గెలుపు కోసం మద్దతు ఇస్తామని ఏకగ్రీవంగా తీర్మానం చేసుకున్నారు. అలాగే మండలం లోని ఏను గల్ లో వంద ఓట్ల ఇంచార్జీ లు,బూత్ కన్వీనర్లు మాసాని వెంకట్, తౌ ్రి లక్ష్మణ్ యాదవ్,విజయ్ కుమార్,రాజు ల ఆధ్వర్యం లో ఇంటింటి ప్రచారం జోరుగా కొనసాగించారు.

పాఠశాలకు సీలింగ్ ఫ్యాన్లు బహుకరించిన మేస్త్రీ



నవతెలంగాణ-సంగెం

రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు మరచిపోయిన ఒక మంచి పనిని కూలీ చేసుకునే ఓ నిరుపేద తాపీమేస్త్రి చేసి చూపించి తన ఉదారత చాటుకున్నాడు. వివరాల్లోకి వెలితే మండలంలోని మొండ్రాయి గ్రామానికి చెందిన లక్కరాజు అనే తాపీమేస్త్రీ మొండ్రా యి, గొల్లపల్లె గ్రామపంచాయతీలకు సోమవారం సీలింగ్ ఫ్యాన్ లను బహూకరించాడు.డ్వాక్రా సంఘాల మహిళలు నెలనెల సమావేశాలు, గ్రామసభలు,ఇతర సభలు గ్రామపంచాయతీ భవనాల్లో జరుగు తున్నప్పుడు గ్రామపంచాయతీ సిబ్బంది, మహిళలు, ఇబ్బంది పడుతున్నట్లు వాట్సాప్‌గ్రూప్‌లో రావడం చూసి చలించి పోయి ఉడతా భక్తిగా ఈ సహాయాన్ని చేసినట్లు ఆయన తెలిపారు. ఆయన చేసిన పనికి మహిళా సంఘాల సభ్యులు అభినందించి, కతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిత, కక్కెర్ల వీరస్వామి,లక్కనరేష్, సిసి గుండేటి కుమారస్వామి, కద్దూరి ప్రేమలత, అనుముల శ్రీలత,యార సుగుణ,లైన్ మెన్ దార బాబురావు,గుర్రం సుమన్,కారోబార్ రాజు, డ్వాక్రా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, తదితర మహిళలు పాల్గొన్నారు.

బ్రిడ్జి మరమ్మత్తులతో దారి మళ్లింపు

నవతెలంగాణ-నయీమ్ నగర్



56 డివిజన్‌లోని జవర కాలనీ బ్రిడ్జి మొన్నటి వరదల కారణంగా దెబ్బతింది. ఇట్టి బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగింది. కావున కాజీపేట నుండి జవహర్ కాలనీ, గోపాలపురం భీమారం వెళ్లే వాహనదారులు పరిమళ కాలనీ మీదుగా వెళ్ళవలసిందిగా డివిజన్ కార్పొరేటర్ సిరంగి సునీల్ తెలపారు.

నగరంలో టీడీపీ సంబరాలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎపి హైకోర్టులో రెగ్యులర్ బెయిల్ వచ్చిన సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి ఎండి రహీం ఆధ్వర్యంలో నేతలు స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చివరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో న్యాయమే గెలిచింది అని అన్నారు.

ఈ కార్యక్రమంలో రహీమ్ తో పాటు పార్లమెంట్ నాయకులు బర్ల యాకుబ్, కాగితాల జయశంకర్, బైరి శేషాద్రి, అనిశెట్టి సతీష్, కిన్నెర సుధాకర్, బింగి మల్లేశం, దుబ్బాల కష్ణ, మామిదాల రాములు, కలమాల మహేందర్, ప్రభాకర్ తదితరులున్నారు.

ఓటర్ల భాగస్వామ్యం పెంచడానికే స్వీప్ : ఆర్ఓ షేక్‌రిజ్వాన్‌బాషా



నవతెలంగాణ-వరంగల్

యువ ఓటర్ల భాగస్వామ్యం పెంచడానికి స్వీప్ (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలెక్టోరల్ పార్టిసిపేషన్) కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వరంగల్ (తూర్పు) రిటర్నింగ్ అధికారి, బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. ఓటరు చైతన్య కార్యక్రమంలో భాగంగా వరంగల్ (తూర్పు)106-నియోజకవర్గ పరిధిలో సోమవారం ఏవీవీ కళాశాల వద్ద నుండి ఎంజీఎం చౌరస్తా వరకు నిర్వహించిన ఓటరు అవగాహన ర్యాలీని ఆర్ఓ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ వరంగల్ జిల్లా పరిధిలో కలెక్టర్ ఆదేశాల మేరకు ఓటరు చైతన్య, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నదని, మెప్మా నుండి ఆర్‌పిలు, పీఓలు, ఏవీవీ కళాశాల ఎన్‌సీసీకి విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరుతూ అవగాహన కల్పించారు. ముఖ్యంగా 18 -19 ఏళ్ల లోపు యువ ఓటర్లు వారి ఓటు హక్కును విని యోగించుకోవాలని కోరుతూ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ నెల 30న జరిగే ఓటింగ్‌లో యువత పెద్దఎత్తున పాల్గొనాలని, వరంగల్ తూర్పు నియోజక వర్గ పరిధిలో దాదాపు 150 స్వీప్ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని, పూర్తిస్థాయిలో పోలింగ్ శాతాన్ని పెంచడానికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమన్నారు. ప్రజలు డబ్బు, మద్యం వంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆర్ఓ ఓటర్లను కోరారు. ర్యాలీ అనంతరం ఎంజీఎం చౌరస్తా వద్ద పాల్గొన్న సిబ్బందిచే ఓటరు ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు రిటర్నింగ్ అధికారి అనిసుర్ రషీద్, జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్య లక్ష్మి, ఇండస్ట్రీస్ జీఎం నర్సింహమూర్తి, డీపీఆర్ఓ ఆయూబ్ అలీ, నియోజక వర్గ నోడల్ అధికారి రాజేష్ కుమార్, సిడిపిఓ విశ్వజ, టిఎంసి రమేష్, సిఓలు అలీ, రాజ్ కుమార్, రజిత, రమ, ఐసిడిఎస్ సూపర్ వైజర్ భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాస్యం వినయభాస్కర్‌కు ఘన సన్మానం



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో 59వ డివిజన్ భవాని నగర్ డెవలప్మెంట్ కమిటీ అహ్వానం మేరకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ సోమవారం కాలనీ కి వెళ్లి భవాని మాత ఆశీస్సులు తీసుకుని కాలనీ పెద్దల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు అనంతరం వారిని సత్కరించి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించి ఏకగ్రీవ తీర్మానం చేసారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ భవాని నగర్ అభివద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నానని కాలనీలో సిసి రోడ్లు డ్రైనేజీలతో పాటు కమ్యూనిటీ హల్ నిర్మాణం చేసుకున్నామని గుర్తు చేశారు రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించేందుకై కషి చేయాలని వచ్చే కెసిఆర్ ప్రభుత్వం లో కాలనీ అభివద్ధి తోపాటు టెంపుల్ ను కూడా అభివృద్ధి చేసుకునేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వరంగల్ తూర్పు అభ్యర్థి కొండా సురేఖకు పద్మశాలీల మద్దతు



నవతెలంగాణ-కాశిబుగ్గ

కోరుట్ల సభ తీర్మానం ప్రకారం వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలోని పద్మశాలీల మద్దతు కాంగ్రెస్ అభ్యర్థి కొండా సురేఖ కే ఉంటుందని ఆసంఘం ప్రతినిధులు తెలిపారు. సోమవారం చార్ బౌలి లోని పద్మశాలి భవన్ లో జరిగిన సమావేశంలో పట్టణ పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షుడు గుండేటి నరేందర్, పోపా రాష్ట్ర అధ్యక్షుడు శామంతుల శ్రీనివాస్, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వద్నాల నరేందర్ లు మాట్లాడుతూ పద్మశాలీలకు ఆత్మగౌరవం ఎక్కువగా ఉంటుందని అన్నారు. మగ్గంపై కాలు వేసి మా కులాన్ని మమ్మల్ని అవమానించిన నన్నపనేని నరేందర్ కు తగిన రీతిలో గుణపాఠం చెప్పాలని పద్మశాలీలకు పిలుపునిచ్చారు. పద్మశాలిలు అంత కొండా సురేఖకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాసాని శ్రీనివాస్ పద్మశాలి సంఘం ప్రతినిధులు మంతెన సునీత, సామల శ్రీధర్, మాటేటి సంతోష్, గుండేటి సతీష్, మార్గం ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



6వ డివిజన్‌లో బీఆర్ఎస్ నేతల ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

పశ్చిమ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ 6వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ చెన్నం మధు ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని బొక్కలగడ్డలోని పలు కాలనీలలో ప్రతీ గడప గడపకి తిరిగి ప్రతీ ఒక్కరిని పలకరించి మహిళా నాయకులతో ప్రతీ ఇంటికి వెళ్లి మహిళలకు బొట్టు పెడుతూ ప్రచారం నిర్వహించి కారు గుర్తుకిఓటు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి సుమన్ గౌడ్,ప్రధాన కార్యదర్శి బజ్జూరి అజయ్ కుమార్, రాపర్తి రాజేందర్,శ్రీజ నాయక్,అజాజ్,ఉమర్,నిస్సార్, అహ్మద్, ఆసిఫ్ మైనారిటీ నాయకులు బారస పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



చల్లా గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-కాశిబుగ్గ

పరకాల బిఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి గెలుపు కోరుతూ సోమవారం బొల్లికుంటలో 17వ డివిజన్ గద్దె బాబు ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ బాబు మాట్లాడుతూ ధర్మారెడ్డి సహకారంతో 17వ డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాలలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. విలీన గ్రామాలు అభివద్ధి చెందాలన్నా, కెసిఆర్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందాలన్న ప్రజలంతా మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి చల్లా ధర్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కత్తెరపల్లి దామోదర్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ భూమాత, నాయకులు బొజ్జం సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలొస్తేనే ప్రజలు గుర్తొచ్చారా ?

నవతెలంగాణ-సంగెం

ప్రజా సమస్యల కోసం ప్రభుత్వంపై పోరాటం చేయని కాంగ్రెస్, బిజెపికి ఎన్నికలు రాగానే ప్రజలు గుర్తుకొచ్చారని పదిసంవత్సరాలుగా ప్రజలను గాలికి వదిలేసి,ఇప్పుడు ఎన్నికలు రాగానే మొసలి కన్నీరు కార్చడం విడ్డూరంగా ఉందని ఎంసిపిఐ మండల కార్యదర్శి ఎండి ఇస్మాయిల్ అన్నారు. సోమవారం బిఎల్ఎఫ్ బల పరిచిన ఎంసిపిఐ(యు) పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి కామ్రేడ్ గోనె కుమారస్వామి మండలంలోని కాపులకనపర్తి, గాడిపల్లి, ఆశాలపల్లి, లోహిత, రామచంద్రపురం, షాపురంలో ఎన్నికల ప్రచారం చేశారు. కెమెరా గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోనె రామచందర్, కందికొండ కుమారస్వామి, శ్రీనివాస్, చెవ్వ కుమారస్వామి, పెండాల మల్లేష్, చిర్రసారయ్య, మల్లేశం, వీరేష్, శ్రీధర్, నరసన్న ఎల్లస్వామి, కోటయ్య, చారి పాల్గొన్నారు.

బాలల హక్కులపై అవగాహన

నవతెలంగాణ-కాశిబుగ్గ

కాశిబుగ్గలోని శ్రీ సాయి విజ్ఞాన భారతి హై స్కూల్ లో సోమవారం చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో ప్రపంచ బాలల హక్కుల దినోత్సవ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ దామోదర్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బాలలు ఎదుర్కొనే సమస్యలు, పరిష్కార మార్గాన్ని ఆలోచించే విధానం పై అవగాహన కల్పించారు. విద్యార్థి దశ నుండే హక్కులపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థులు మంచి క్రమశిక్షణతో ఉండి బాగా చదవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సామల శశిధర్ రెడ్డి డైరెక్టర్లు రోజా రెడ్డి, సంధ్య రాణి, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం



నవతెలంగాణ-నడికూడ

మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో సోమవారం రోజున అంతర్జాతీయ బాలల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ నవంబర్ 20 1989న బాలల హక్కులపై కన్వెన్షన్ ను ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ఆమోదించిందని ఇట్టి ప్రత్యేక రోజును అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవంగా జరుపుకుంటున్నారని అన్నారు. అంతర్జాతీయ బాలల హక్కుల ఒడంబడికను భారతదేశం డిసెంబర్ 11, 1992 నాడు అంగీకరించిందని అన్నారు. తదనుగుణంగా పిల్లల హక్కుల రక్షణకై భారతదేశం బాలల హక్కుల పరిరక్షణ కమిటీ చట్టం(సిపిసిఆర్) జనవరి 20,2006 నాడు అమల్లోకి తెచ్చిందని, బాలలందరూ వారి హక్కులు సంపూర్ణంగా పొందేలా కషి చేస్తామని, అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవ సందర్భంగా మనందరం ప్రతిజ్ఞ చేయాలని, తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సూచన చేసిందని అన్నారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులు, బాలల హక్కుల ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నిగ్గుల శ్రీదేవి, అంగన్వాడీ టీచర్స్ భీముడి లక్ష్మి, నందిపాటి సంధ్యా, విద్యా వాలంటీర్లు బాబురావు పర్వవేని జ్యోతి, ఐఆర్పి రమేష్ ఆయాలు అరుణ, సుశీల మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



తనిఖీల్లో పట్టుబడ్డ మద్యం, గంజాయి సీజ్

ఎన్నికల నియమాలను ఉల్లంఘించి మద్యం అమ్మితే కేసులు : సీఐ

నవతెలంగాణ-మట్టెవాడ

ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉన్నందున విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎన్నికల కోడ్ కు వ్యతిరేకంగా మద్యం అమ్మకాలు జరిపిన మత్తు పదార్థాలు విక్రయించిన చర్యలు కఠినంగా ఉంటాయని వరంగల్ రూరల్ ఎక్సైజ్ సీఐ బి చంద్రమోహన్ హెచ్చరించారు. సోమవారం తూర్పు నియోజకవర్గం పరిధిలో పట్టుబడ్డ మద్యం, గంజాయి కి సంబంధించిన కిల వరంగల్‌లోని ఎక్సైజ్ కార్యాలయంలో విలేకరుల ముందు ప్రవేశపెట్టి వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఆంజనిరావు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరిండెంట్ చంద్రశేఖర్ ఆదేశాల మేరకు ఎక్సైజ్ పోలీసులు విస్తతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారని, సోమవారం ఎక్సైజ్ పోలీసులు చేపట్టిన తనిఖీలలో ఎస్ఆర్ఆర్ తోటకు చెందిన ఎండి గౌసియా వద్ద 4.640 లీటర్ల మద్యం పట్టుబడిందని అన్నా రు. పట్టుబడిన మద్యం సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా రైల్వే స్టేషన్ పరిసరాలలో తనిఖీలు నిర్వహించగా సుమారు 11 కేజీల ఎండు గంజాయి లభ్యం అయ్యిందని గంజాయిని సీజ్ చేసి కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమాలను పాటించాలని, ఎవరైనా ఎన్నికల నియమ నిబంధనలకు వ్యతిరేకంగా మద్యం డంపులు, మద్యం అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం తెలిస్తే సెల్ నెంబర్ 8712659021 కు సమాచారం అందించాలని ఫిర్యాదు దారుల వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై హెడ్ కానిస్టేబుల్ , ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

22న హన్మకొండకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాక

నవతెలంగాణ-హన్మకొండ

ఈ నెల 22న హన్మకొండకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రానున్నారు. బీజేపీ వరంగల్ పశ్చిమ అభ్యర్థి రావు పద్మకు మద్దతుగా ప్రచారంలో పాల్గొంటారని సమాచారం పవన్ పాల్గొనే భారీ బహిరంగ సభకు బీజేపీ శ్రేణులు ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రంలో బీజేపీ - జనసేన కలిసి పోటీ చేస్తున్న తరుణంలో బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా పవన్ ప్రచారంలో పాల్గొంటున్నారు.22న పవన్ కళ్యాణ్ పర్యటనను విజయవంతం చేయడానికి ఇటు జనసైనికులు, అటు బీజేపీ శ్రేణులు సిద్ధం అవుతున్నారు.

విద్యార్థులు ఆరోగ్య సూత్రాలను అనుసరించాలి

నవతెలంగాణ-పర్వతగిరి

విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవడం పాటు ఆరోగ్య సూత్రాలను అనుసరించాలి అని హెచ్ డబ్ల్యూఓ కంజర్ల రవి కుమార్ తెలిపారు.మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గహం లో సోమవారం విద్యార్థుల కు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ఏ ఎన్ ఎం ద్వారా ఉచిత వైద్య పరీక్షలు చేయించి తగిన మందులు ఇప్పించారు .అనంతరం ఆయన మాట్లాడారు.సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తద్వారా విద్యపై ఆసక్తి పెరుగుతుందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో హాస్టల్ సిబ్బంది, ఆశ వర్కర్,విద్యార్థులు పాల్గొన్నారు.

కూరపాటి హాస్పిటల్‌లో ఫైల్స్‌కు ఆధునిక చికిత్స



నవతెలంగాణ-హన్మకొండ

ప్రస్తుతం సమాజంలో అనేకమంది ఫైల్స్ వ్యాధి బారిన పడుతున్నారని అలాంటివారికి హనుమకొండ లోని డాక్టర్ కూరపాటి హాస్పిటల్ లో ఆధునిక చికిత్స ద్వారా సత్వరమే చికిత్స చేస్తున్నామని డాక్టర్ కూరపాటి రమేష్ తెలిపారు. సోమవారం అంతర్జాతీయ ఫైల్స్ దినోత్సవం సందర్భంగా డాక్టర్ కూరపాటి రమేష్ ఆధ్వర్యంలో వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఫైల్స్ చికిత్సపై అవగాహన కొరకు గోడ పత్రికలు ఆవిష్కరించారు. ఈ వ్యాధిపై అవగాహన కల్పించడానికి అందరూ సహకరించాలని ఫైల్స్ వ్యాధి బారిన పడినవారు మొదటగా నాటు వైద్యులను ఆశ్రయించి చికిత్స తీసుకోవడం వలన వ్యాధి ముదిరిపోయి ప్రాణాపాయ దశలో చికిత్స కోసం మా దగ్గరికి వస్తున్నారని అలా కాకుండా మొదటి దశలోనే మమ్మల్ని సంప్రదించి ఆధునిక వైద్య చికిత్స చేస్తే పూర్తిగా నయం చేస్తామని తెలిపారు. అలాగే ఫైల్స్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చెబుతూ వ్యాయామం చేయడం ద్వారా గలిగే ఉపయోగాల గురించి ఫైల్స్ వచ్చిన వారు తీసుకోవలసిన చికిత్సల గురించి సమావేశంలో వివరించారు. ఈ సమావేశంలో డాక్టర్ కూరపాటి రాధిక, సుధాకర్, డాక్టర్ వరుణ్ బాబు, డాక్టర్ హిమబిందు, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'సీతక్క' ఫోటో సైజు తగ్గించారని ధర్నా



నవతెలంగాణ- ములుగు

ఎలక్ట్రానిక్ (ఈవీఎం) మిషన్‌లో ములుగు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ధనసరి అనసూయ సీతక్క ఫోటో సైజును తగ్గించారని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ములుగు నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్ కేంద్రం వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సోమవారం రాత్రి 9 గంటల సమయంలో ధర్నా నిర్వహించారు. దిగి వచ్చిన అధికారి అంకిత్ ఈవీఎం బ్యాలెట్ పేపర్‌లో ఎవరి ఫోటోలు తగ్గించకుండా చూస్తామని, అలాంటివి జరిగితే సరి చేస్తామని నిరసనకారులకు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి రవళి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, ములుగు పట్టణ అధ్యక్షులు చింతల భిక్షపతి, సోషల్ మీడియా ములుగు నియోజకవర్గ కన్వీనర్ బొమ్మగడ్ రమేష్, బిసి సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవియాదవ్, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు భానోత్ రవిచందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నవతెలంగాణ

హనుమకొండ

మంగళవారం | నవంబర్ 21, 2023 | www.navatelangana.com

బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు



నవతెలంగాణ-హసన్‌పర్తి

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో పలువురు బీజేపీ నాయకులు సోమవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే రమేష్ పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిలో గ్రేటర్ 66వ డివిజన్ బీజేపీ యువ నాయకుడు పోలేపాక నిషాంత్, సందెల అరవింద్, నరేందర్, ఆరెపల్లి సాయి, సందెల శివసాయి, మట్టెడ లక్ష్మణ్, యశ్వంత్, రామ్, సాయినాథ్, బన్నీ, తేల్ల సాయి తదితరులున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ 2023 మానిఫెస్టోకి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అభివద్ధి చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ ని ప్రజలు ఆదరిస్తారని పార్టీలో చేరిన ప్రతి ఒక్కరినీ కాపాడుకుంటామని అన్నారు.

చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయండి

- బీఆర్ఎస్ వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్

నవతెలంగాణ-హసన్‌పర్తి



నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా నేను చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓటువేసి గెలిపించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. మండలంలోని నాగారం, పెంబర్తి, గంటూర్ పల్లి, సీతంపేట, జయ గిరి, అనంతసాగర్, మడిపల్లి గ్రామాలలో వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమే ష్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామా ల్లో నిర్వహించిన రోడ్‌షోకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచి ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఆయా గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు పూలమాలలు వేసి మంగళహారతులతో, కోలాటాలతో, బతుకమ్మలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ప్రజలను ద్దేశించి మాట్లాడుతూ నేను చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను మీ గ్రామాలలో కనిపిస్తున్నాయని వాటినిచూసి ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్, బీజేపీలు ఏనాడు ప్రజల సంక్షేమాన్ని, గ్రామాల అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. సీఎం కేసీఆర్ ఏనాడు మాట తప్పలేదని, మాట కోసం పాటుపడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. సంక్షేమం అంటే బీఆర్ఎస్అని, అభివృద్ధి అంటే బీఆర్ఎస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతురుణవిమోచన రాష్ట్ర కన్వినర్ నాగుర్ల వెంకన్న, రైతు సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ ఎల్లావుల లలితాయాదవ్, ఎంపీపీ కేతపాక సునితరాజు, జెడ్పీటీసీ రేణికుంట్ల సునితప్రసాద్, వైస్ ఎంపీపీ బండ రత్నాకర్‌రెడ్డి, సర్పంచ్‌లు మోంటె అరుణ్‌కుమార్,పెద్ది తిరుపతమ్మమల్లారెడ్డి, జనగాం శరత్‌కుమార్, బొల్లవేణి రాణిరాజు, ఎంపీటీసీలు గౌరు సుమతి, కొయ్యడ దీపికి, బండారి రజితచేరాలు, పల్లె విజయచంద్రకుమార్, ఆకుల ఇంద్రయ్య, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మోటర్‌సైకిల్ ఢీకొని కోమాలోకి వృద్ధురాలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఈ నెల 13న బీమారంలో సాయంత్రం 6 గంటలకు రోడ్డు పక్కన నిలబడిన పూరేళ్ళ లక్ష్మీ (65) అనే వద్ధురాలును బీమారంకు చెందిన ఏరుకొండ దినేష్ అనే మైనర్ బాలుడు డీకొట్టడంతో వద్ధురాలుకు తలకు తీవ్ర గాయాలై కోమాలోకి వెళ్లింది. ఈ ఘటనలో పూరేళ్ళ రమాదేవి అనే మహిళకు కూడా గాయాలయ్యాయి. రామారం వద్ద రాధిక హాస్పిటల్ ఎదురుగా వీరు నిలబడి ఉండగా ఎరుకొండ దినేష్ వయసు (17సంవత్సరాలు) తండ్రి సుధాకర్ బండి నెంబర్ టీఎస్ 03 ఈఫ్ 5667 పై అధిక స్పీడ్ తో పాటు అజాగ్రత్తగా బైక్‌నడిపి వారిని ఢీ కొట్టటంతో ఈ ప్రమాదం జరిగింది. వృద్ధురాలు లక్ష్మికి ఆపరేషన్ అనంతరం పరిస్థితి విషమంగా వుండగా గత 8 రోజులుగా కోమాలోనే ఉంది. బాధితుల ఫిర్యాదు మేరకు కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌లో బాలుడిపై కేసు నమోదు చేశారు.

గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే

నవతెలంగాణ-హసన్‌పర్తి



66వ డివిజన్ కేంద్రం సుజాత విద్యా నికేతన్ ఉన్నత పాఠశాల యందు ప ర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో కార్యక్రమము నిర్వహిం చడం జరిగినది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారాం కర్ణ గారు మాట్లాడుతూ మన పాఠశాల యందు పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరము గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే నిర్వహించడం జరుగుతున్నదని, మొట్టమొదటిగా గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే ని 2008 సంవత్సరంలో ప్రపంచవ్యాప్తంగా నిర్వహించడం జరిగినదని, అప్పటినుండి సుమారు 120 మిలియన్ల పిల్లలు 70 దేశాలు ఈ హ్యాండ్ వాషింగ్ డే ప్రాముఖ్యతను గుర్తించి అంతర్జాతీయ సంస్థలను, ఎన్జీవోలను, పౌర సమాజాన్ని భాగస్వామ్యం చేసి పెద్దలు పిల్లలకు చేతుల పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం జరుగుతున్నదని తెలిపినారు. ఈ చేతుల పరిశుభ్రము ఆరోగ్యానికి అత్యంత ముఖ్యమని, అనేక సూక్ష్మజీవులు వ్యాధులను నివారించడంలో చేతులు కడుక్కోవడం పాత్ర గురించి అవగాహన కల్పిస్తున్నామని తెలిపినారు.

ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల క్రాఫ్ట్, డ్రాయింగ్లతో చేతుల పరిశుభ్రత పై ప్రాజెక్టులు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు డెటాల్ సభ్యులు లిక్విడ్ తో చేతులను శుభ్రం చేసుకోవడం జరిగినది.

అనంతసాగర్‌లో 'కారు' నేతల కుమ్ములాట



- అనంతసాగర్‌లో కుమ్ములాట
- మద్యం మత్తులో ఇద్దరు యువకుల వీరంగం
- బీఆర్ఎస్ ఎన్నికల ప్రచార రథం ధ్వంసం
- వీధి రౌడీల్లా వైస్ ఎంపీపీ వర్గం దాడి
- గ్రామలో రెండు గంటల పాటు ఉద్రిక్తత
- అడ్డుకున్న పోలీసులు..





నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని అనంతసాగర్‌లో రెండు వర్గాల పోరు తారాస్థాయికి చేరుకుంది. మద్యం సేవించిన ఇద్దరు యువకులు రహదారి వెంట వస్తుండగా బీఆర్ఎస్ ఎన్నికల ప్రచార రథం డ్రైవర్ వారిపై దురుసుగా ప్రవర్తించారు. దీంతో ఆ యువకులు మద్యం మత్తులో గొడవకు దిగారు. పక్కనే ఉన్న బండరాళ్లతో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచార రథాన్ని ధ్వంసం చేయడంతో గ్రామంలో ఉద్రిక్తతకు దారితీసింది. వైస్ ఎంపీపీ బండ రత్నాకర్‌రెడ్డి విషయం తెలుసుకొని ఘటన స్థలానికి చేరుకొని ప్రచార రథాన్ని ధ్వంసం చేసిన ఇద్దరు యువకులపై పిడుగుద్దుల వర్షం కురిపించారు. అంతేకాకుండా పోలీసుల సాక్షిగా వైస్ ఎంపీపీతోపాటు దీంతో బీఆర్ఎస్ నాయ కులు, కార్యకర్తలు వీధి రౌడీల్లా ప్రవర్తించి దాడులకు దిగారు. అంతేకాకుండా మద్యం సేవించి బీఆర్ఎస్ ప్రచార రథాన్ని ధ్వంసంచేసిన ఇద్దరు యువకులు బండ కార్తీక్‌రెడ్డి, తంగెళ్లపల్లి నవీన్‌ల ఇండ్లపై దాడి చేసి లూటీ చేసేందుకు వైస్‌ఎంపీపీతో సహా పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రంగం సిద్ధం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి రంగంలోకి దిగి కుమ్ములాడుకుంటున్న గుంపును చెదరగొట్టి పరిస్థితిని చక్కబెట్టారు. అనంతరం శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా పరిస్థితిని చక్కబెట్టేందుకు కాజీపేట ఏసీపీ డేవిడ్‌రాజుతో పాటు వరంగల్ నగరపోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝూకు సమాచారం అందించి అదనపు బలగాల ను రప్పించారు. దీంతో కాజీపేట సబ్ డివిజన్ పరిధిలోని హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి, ఎస్సైలు రాజు, అశోక్, సురేష్‌లతో పాటు ధర్మసాగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్‌రావు, ఎల్కతుర్తి, మడికొండ ఇన్‌స్పెక్టర్లతో పాటు పారామిలటరీ, బీఎస్ఎఫ్ దళాలు రంగంలోకి దిగి పరిస్థితిని చక్కబెట్టారు.

వివరాల్లోకి వెళితే... మండలంలో అనంతసాగర్ గ్రామంలో సోమవారం వర్ధన్నపేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేష్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గ్రామంలోకి ఎన్నికల ప్రచార రథం వస్తోంది. ఈ క్రమంలోనే అదే ప్రచార రథం వెనకాల ఇదే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు బండ కార్తీక్, తంగెళ్లపల్లి నవీన్‌లు ద్విచక్రవాహనం వస్తున్నారు. దీంతో అనంతసాగర్ గ్రామంలో మూలమలుపుకు చేరుకున్న రెండు వాహనాలు ఒక్కసారిగా నిలిచిపోయాయి. వెనకాలే ఉన్న ఇద్దరు యువకులు హారన్ కొట్టుకుంటూ వస్తుండగా ఎన్నికల ప్రచార రథం పాటలతో వాహన డ్రైవర్‌కు వినబడలేదు. దీంతో ఎన్నికల ప్రచార రథం డ్రైవర్ మద్యం సేవించి వస్తున్న ఇద్దరు యువకులను పరుషపదజాలంతో దూషించారు. వెంటనే కోపోద్రిక్తులైన ఆ యువకులు వాహనానికి అడ్డుగా తమ ద్విచక్రవాహనాన్ని అడ్డుపెట్టి వాహనాన్ని ధ్వంసం చేశారు. దీంతో అక్కడే ఉన్న పోలీసులు, ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం ఈ ఘటనను చూస్తు వీడియో తీస్తుండగానే వెనక నుంచి వైస్ ఎంపీపీ బండ రత్నాకర్‌రెడ్డితో పాటు తన అనుచరులు మద్యం సేవించిన ఆ యువకులపై పిడిగుద్దుల వర్షం కురిపించారు. అక్కడే విధులు నిర్వహిస్తున్న ఫ్లైయింగ్ స్క్వాడ్ కానిస్టేబుల్ అశోక్‌తో పాటు మరో కానిస్టేబుల్ దాడిలో గాయపడుతున్న యువకులను కాపాడేందుకు ప్రయత్నించి యువకులను తప్పించారు. అనంతరం వైస్ ఎంపీపీ బండ రత్నాకర్‌రెడ్డి తన అనుచరులతో కలిసి గ్రామంలోని ఆ యువకుల ఇంటిపై దాడి చేసేందుకు వెళ్తున్నారు. వెంటనే హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి పోలీసు సిబ్బందితో వారిని నిలువరించారు.

అనంతరం విషయాన్ని పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం అందించి కాజీపేట సబ్‌డివిజన్ పరిధిలోని పోలీసు స్టేషన్‌ల సిబ్బందినిరంగంలోకి దింపి బీఆర్ఎస్ ఎమ్మెల్యే రమేష్ ఎన్నికల ప్రచారం సజావుగా సాగేందుకు చర్యలు తీసుకున్నారు. అంతేకాకుండా గ్రామంలోని కార్తిక్‌రెడ్డి, నవీన్‌ల ఇండ్లపై దాడి జరిగే ప్రమాదముందని హెచ్చరించి వారి కుటుంబ సభ్యులను ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతానికి తరలించడంతో గ్రామంలో ఉద్రిక్తతకు తెరపడింది.

సోషల్ మీడియాలో వైస్ ఎంపీపీ వీరంగం

అనంతసాగర్ బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచార రథం ధ్వంసం జరిగిన వెంటనే వైస్ ఎంపీపీ బండ రత్నాకర్‌రెడ్డి మద్యం సేవించి ఘటనకు పాల్పడిన యువకులపై దాడి చేస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వీడియో చూసిన నెటిజన్‌లు, ప్రజలు బీఆర్ఎస్ నాయకులు వీధి రౌడీల్లా ప్రవర్తించడం సరికాదని వాపోతుతున్నారు. అంతేకాకుండా చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని బీఆర్ఎస్ నాయకులు దాడులకు పాల్పడడంపై మండలంలో చర్చించుకుంటున్నారు.

నేర చరిత్రను అన్వేషిస్తున్న పోలీసులు

అనంతసాగర్‌లో దాడులకు పాల్పడిన వారి నేర చరిత్రను పోలీసులు అన్వేషిస్తున్నారు. ఈ దాడులలో పాల్పడిన వారి నేర చరిత్రతో పాటు దాడికి గల కారణాలను క్షేత్రస్థాయిలో అడిగి తెలుసుకుంటున్నారు. దాడిలో పాల్గొన్నవారు గతంలో నేర చరిత్ర కలిగి ఉంటే వారిపై తిరిగి రౌడీషీట్ తెరవాలని వరంగల్ నగర పోలీసు కమిషనర్ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.

ప్రజా సేవకే తమ జీవితం అంకితం : ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-శాయంపేట



భూపాలపల్లి నియోజకవర్గ ప్రజల సేవకే తమ జీవితం అంకితమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మండలంలోని శాయంపేట, ఆరెపల్లి, మైలారం గ్రామాలలో సోమవారం రాత్రి ప్రజా ఆశీర్వాద యాత్రలో వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతితో కలిసి ఎమ్మెల్యే వెంకట్రమణారెడ్డి పాల్గొన్నారు. శాయంపేటలో జరిగినయాత్రకు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అనంతరం బస్టాండ్ కూడలిలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అధ్యక్షతన జరిగిన రోడ్‌షోలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐదేళ్ల పాటు పనిచేస్తూ ప్రజల మధ్యలో ఉన్నామని, ప్రజలని దేవుళ్ళుగా భావించామని అన్నారు. కొంతమంది వెన్నుపోటుదారులు కట్టప్పలా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము చేసిన అభివద్ధి ప్రతిపక్షాల కళ్ళకు కనిపించడం లేదని, ప్రజల్లో కాపాడుకోవడానికి విమర్శలు గుప్పిస్తున్నట్లు తెలిపారు. ఈజీఎస్లో కూలీలకు ఇవ్వాల్సిన బియ్యాన్ని ప్రతిపక్ష నేత దోచుకు తిన్నాడని, వెంకటేశ్వర స్వామి ఆలయం కడితే దానిమీద రాజకీయం చేస్తున్నారని, ఇలాంటి వారికి 30న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఓటుతోనే ప్రజలు తగినబుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు దుంపల శ్రీలత మహేందర్ రెడ్డి, అరికిళ్ల ప్రసాద్, మాజీ సర్పంచ్ చంద్రమౌళి, పరకాల ఏఎంసీ వైస్ చైర్మన్‌మారపల్లి నందం, న్యాయవాది గట్ల విజయపాల్ రెడ్డి, సొసైటీ చైర్మన్ మామిడి శంకర్ లింగం, డైరెక్టర్ దాసరి సమ్మయ్య, మాజీ చైర్మన్ దిడ్డి రమేష్, మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణరెడ్డి, ఉప సర్పంచ్ సుమన్ పాల్గొన్నారు.